Whatsapp No: 9440662699

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

RNI No. APTEL 2015/ 66622

మీరు తప్పకుండా.. తల్లిదండ్రులవుతారు
సంతానరాహిత్యంతో బాధపడుతున్న కుటుంబాల్లో పసిపిల్లల చిరునవ్వులు చిందించిన సక్సెస్‌ఫుల్ డాక్టర్
Dr. DWIBHASHYAM KASI VISHWANATH TEJASWI B.A.M.S
ఆంధ్రప్రదేశ్‌లో ప్రఖ్యాతిగాంచిన చింతలూరు ఆయుర్వేద ఫార్మసీ వైద్యులు
Ph : 90329 90138,93939 90138
e mail:dr.d.vishwanath@gmail.com
AYYAPPA AYURVEDIC SYNDICATE
Opposite balaji temple, Seethammadhara, Visakhapatnam

# రాజధాని వార్తలు

Voice of Voiceless

డా॥ రహీమ్ బాషా
M.B.B.S.,D.O.M.S.,Ophthamology
8008685824 8790227564
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
రమేష్ హాస్పటల్ & NRI హాస్పటల్ డాక్టర్స్ సౌజన్యంతో.....
డోర్.నెం. 4-115,బ్యాంక్ ఆఫ్ బరోడా బిల్డింగ్,మందడం,గుంటూరు జిల్లా

అమరావతి సంపుటి : 2 సంచిక 38, పేజీలు 8 రూ. 2/- ఆంధ్రప్రదేశ్ ' రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 12-ఆదివారం 18, జూన్ 2017

## రంజాన్ వేళలు

| తేది | వారం | సెహ్రీ | ఇఫ్తార్ |
|---|---|---|---|
| 12-జూన్-17 | సోమవారం | 4.10ఉ॥ | 6.44 సా॥ |
| 13-జూన్-17 | మంగళవారం | 4.10ఉ॥ | 6.45సా॥ |
| 14-జూన్-17 | బుధవారం | 4.10ఉ॥ | 6.45 సా॥ |
| 15-జూన్-17 | గురువారం | 4.10ఉ॥ | 6.45 సా॥ |
| 16-జూన్-17 | శుక్రవారం | 4.10ఉ॥ | 6.45 సా॥ |
| 17-జూన్-17 | శనివారం | 4.10ఉ॥ | 6.46 సా॥ |
| 18-జూన్-17 | ఆదివారం | 4.10ఉ॥ | 6.46 సా॥ |
| 19-జూన్-17 | సోమవారం | 4.11ఉ॥ | 6.46సా॥ |

# వర్షాలతో ప్రకాశం జిల్లా రైతులకు ఊరట

**రా.వా. ప్రతినిధి , ఒంగోలు :** ప్రకాశం జిల్లాలో తొలకరి వర్షాలు పడ్డాయి. గత మూడు సంవత్సరాలుగా కరువుకు గురైన ఈ ప్రాంత రుతుపవనాలతో వానలు పడటంతో ఖరీఫ్ పంటకు రైతులు సిద్ధమయ్యారు. ఈ ఏడాది దిగుబడి అధికంగా వస్తుందని రైతులు ఆశపెట్టుకున్నారు. ఏరువాక పౌర్ణమి రోజు పూజలు చేసి తమ భూములను దున్ని విత్తనాలు చల్లటానికి సిద్దపడుతున్నారు. గత రెండు రోజుల్లో 50 శాతం వర్షపాతం (నెలకు సగటున) నమోదవటం రైతులకు శుభసూచకం. వాతావరణ శాఖ సాధారణ వర్షపాతం సమంగా ఉంటుందని సూచించటం వారిలో నూతన ఉత్సాహాన్ని నింపింది.

చీమకుర్తికి సమీపంలోని కె.వి పాలెం రైతులకు పర్యావరణశాఖ మంత్రి సిద్ధ రాఘవరావు భూమి ఆరోగ్య కార్డులను, విత్తనాలను సబ్సిడీ ధరలకు అందచేసారు. విత్తనాలు నాటటానికి ఇది అనుకూలమైన సమయం. దాదాపు 4,500 హెక్టార్లలో పెసలు, 5,500 హెక్టార్లలో మినుములు,6,800 హెక్టార్లలో నువ్వులు పండించటానికి అనువుగా ఉందని వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టరు జి.రామ్ తెలిపారు.దాదాపు 800 క్వింటాళ్ల పప్పుధాన్యాలను పండించటానికి రైతులు సిద్దమయ్యారన్నారు. గత సంవత్సరం ఎక్కువగా మిర్చి పండించి




నష్టపోయిన రైతులు ఈ సంవత్సరం 58,000 వేల హెక్టార్లలో ప్రత్తి పండించనున్నారు. జిల్లాలోని పశ్చిమ ప్రాంతాల్లో గత మూడేళ్ల కంటే ఎక్కువగా వర్షం కురియటంతో రైతులు పంటలు వేయటానికి సనద్ధమయ్యారని జిల్లా ప్రణాళికా అధికారి కె.టి. వెంకయ్య చెప్పారు.

## త్వరలో ఎలక్ట్రానిక్ హెల్త్ కార్డులు

**రా.వా. ప్రతినిధి, విజయవాడ:** ఆసుపత్రులకు పేషెంట్ వివరాలను తీసువెళ్లటం పరిపాటి. ఇక నుంచి డాక్టర్లు వ్రాసిన రోగి ప్రిస్కృప్షన్ల వివరాలను తమతో పాటు తీసుకుని వెళ్లే అవసరం లేకుండా ఎలక్ట్రానిక్ రికార్డ్‌ను భద్రపరచాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రణళికలు సిద్ధం చేసింది. ఎలాక్ట్రానిక్ హెల్త్ రికార్డు ప్రాజెక్టు విజయవంతమైతే రోగి వివరాలను ఆసుపత్రిలోని కంప్యూటర్లలో నిక్షిప్త పరచిన సమాచారాన్ని చూసి ే వైద్యులు సత్వర వైద్యం అందించవచ్చు. ప్రపంచమంతా ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ ప్రాజెక్టులను చేయటం ద్వారా రోగి వివరాలను కంప్యూటర్‌లలో

- మిగతా 6 లో

# ఓమెగా-3తో గుండె భద్రం



### రావా ప్రత్యేకం

జంక్‌ఫుడ్‌తో రోజురోజుకు పెరుగుతున్న హృద్రోగాలకు సీఎస్‌టీఆర్ఐ శాస్త్రవేత్తలు పరిష్కారం కనుగొన్నారు. ప్రాచీనకాలంలో ఆహారంగా ఉపయోగించిన చియా గింజలను మెనూలో చేరిస్తే గుండె జబ్బులు దరిచేరవని పేర్కొంటున్నారు. అతి చిన్నగా సబ్జా గింజల మాదిరిగా ఉండే ఈ గింజలు నీళ్లల్లో నానబెట్టగానే తెల్లని జెల్ పదార్థంగా మారుతుందని, దీనిలోని ఒమేగా-3 ఫ్యాట్‌లు మన ఆరోగ్యానికి మంచి పోషణ ఇచ్చి గుండె జబ్బుల నుంచి రక్షిస్తాయంటున్నారు. మన శరీరానికి కావలసిన శక్తి అందించడమే కాకుండా డిప్రెషన్ నుంచి కాపాడి ఉల్లాసంగా ఉండేందకు తోడ్పడతాయని పరిశోధనల్లో తెలిసింది. చేపలు, కొన్ని మొక్కల ఉత్పత్తులలో ఒమేగా-3 ఫ్యాట్ ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు. శాఖాహారులకు సూపర్‌ఫుడ్ చియాలో ఒమేగా-3 ఫ్యాట్స్ ఎక్కువగా లభిస్తాయంటున్నారు. ప్రాచీన యుద్ధ వీరులు చియా ఆహారాన్ని తినేవారని,




కొన్ని శతాబ్దాలుగా యుద్దాలతో ప్రజలు వలసల బాటపట్టడంతో ఆహారంలో అధిక ప్రాధాన్యతనిచ్చే చియా గింజలు తమ ప్రభవాన్ని

### సీఎస్‌టీఆర్ఐ శాస్త్రవేత్తలు

కోల్పోయాయంటున్నారు శాస్త్రవేత్తలు. ఈ గింజలు నలుపు, తెలుపు తెలుపు రంగుల్లో ప్రకృతిలో మనకు దొరుకుతాయని, నలుపు చియా గింజలకంటే తెలుపు గింజల్లో పోషకాలు ఎక్కువగా ఉంటాయంటున్నారు. చియా గింజల ధరలు పెరిగి, దిగుమతులు లాభదాయకంగా లేకపోవడంతో సీఎస్.టి.ఆర్.ఐ మైసూరు శాస్త్రవేత్తలు నూతన ఆగ్రో టెక్నాలజీలతో సూపర్‌ఫుడ్ చియాను తయారు చేశామన్నారు. ఇండియాలోని రైతులకు చియా పంటను పండించటానికి విత్తనాలను ఉచితంగా ఇస్తున్నామని, చియా తెలుపు గింజలు ఇతర ఆహార పదార్థాలలో కలిపి వాడుకోవచ్చుని, వీటికి అంతర్జాతీయంగా మంచి గిరాకీ ఉందన్నారు. సీఎస్‌టీఆర్ఐ ఆగ్రోటెక్నాలజీ ఉచితంగా అందించిన విత్తనాలతో దేశంలోని

- మిగతా 2 లో






## రాజధాని వార్తలు కలం

# అన్నదాత ఆక్రోషం

ఆరుగాలం కష్టించి పంట చేతికొచ్చేవేళ రాజకీయనాయకుల తప్పుడు విధానాలతో కడుపుమండిన రైతులంతా ఆందోళనలు చేపట్టారు. అంతకు ముందు రెండేళ్లు వరుణుడు కరుణించక అప్పుల్లోకూరుకుపోతే అన్నీ బాగున్నాగాని, కేంద్ర ప్రభుత్వం దుందుడుకు చర్య రైతులను దారుణంగా దెబ్బతీసింది. నల్ల కుబేరుల కోసం, ఉగ్రవాదులకోసం పెద్దనోట్లను రద్దు చేస్తూన్నామంటూ ప్రధాని మోడీ చేసిన ప్రకటన రైతులకు శరాఘాతంలా తగిలింది. నారుమడుల సమయంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రైతులు నిండా మునిగిపోయారు. ప్రభుత్వాలు ఓట్లకోసం రైతురుణమాఫీలు, ఆదాయాన్నిరెట్టింపుకు కృషి అంటూ ఆర్భాటాలుచేసి తీరా అధికారం చేపట్టిన తర్వాత కార్పొరేట్లకు దాసోహం చేయడం, లక్షల కోట్లరూపాయలు వారికి రద్దుచేయడం రైతుల్లో మరింత రౌద్రానికి కారణమైంది. కార్పొరేట్ సంస్థలకోసం బీజేపీ ప్రభుత్వం ఇప్పటి వరకు 1.50 లక్షల కోట్లు రద్దుచేసింది. ప్రభుత్వాలు చిన్నసన్నకారు రైతులు,కార్మికులు, మధ్యతరగతివారిని ఓటు బ్యాంకులుగా గుర్తిస్తూ సంక్షేమ పథకాలు,రుణమాఫీలు పేరుతో ఊరిస్తూ..తాయిలాలన్నీ సంపన్నవర్గాల పరం చేస్తున్నారు. బీజేపీ పాలన కాంగ్రెస్‌నుమించిన డొల్లతన్నాని ప్రదర్శిస్తోంది. మొన్నటివరకు తమిళనాడు రైతులు మద్దతుధర ఇవ్వాలని, రైతురుణాలు మాఫీ చేయాలని దేశరాజధానిలో అనేక దినాలు ఆందోళనలు చేపట్టినా ప్రయోజనం లేకపోయింది. మా సమస్యలపై స్పందించకుంటే మా విసర్జనాలను తింటామన్న కనీసం స్పందించిన రాతిగుండె ఈ కేంద్ర ప్రభుత్వానిది.ప్రస్తుతం మహారాష్ట్రలో అందుకున్న ఈ ఆందోళన దావానంలో మిగతా రాష్ట్రాలను చేరుకుంటోంది. మధ్యప్రదేశ్,రాజస్తాన్, పంజాబ్‌రాష్ట్రాలకు ఇప్పటికే వ్యాపించగా, తమిళరైతులు వారి గళాన్ని కూడా కలుపుతున్నారు. ఈ కార్చిచ్చును ఎలాగైనా ఆపాలన్న దుగ్ధతో మధ్యప్రదేశ్ ప్రభుత్వం వారిపై కాల్పులు జరిపింది. దీంతో ఆరుగురు అన్నదాతలు ప్రాణాలుకోల్పోయారు. విదేశాల నుంచి నల్లధనాన్ని తెప్పించి ఒక్కొక్కరి బ్యాంకులో రూ. 15 లక్షలు జమచేస్తామని బీరాలు పలికిన బీజేపీ ప్రభుత్వమే అక్కడ ఉన్నది కూడా.. ఈ మూడేళ్లలో రూపాయితేకపోగా, అచ్చేదిన్ వస్తాయని మురిపించి రైతులకు చచ్చేదిన్‌గా మార్చింది. మన్‌కీ బాత్ అంటూ నెలలో ప్రధాని రేడియో ప్రసంగాల్లో ఎప్పుడూ రైతుల గురించి ప్రస్తావించలేదు.. ఎప్పుడూ ట్వీట్లతో ముందుండే మోడీ రైతులపై జరిగిన కాల్పులు హత్యలపై ఇంతవరకు నోరు మెదపలేదు..నిన్నటివరకు అసాంఘిక శక్తుల కాల్పుల్లో రైతులు మరణించారని బొంకిన మధ్యప్రదేశ్ హోంమంత్రి భూపేంద్రసింగ్ ఎట్టకేలకు పోలీస్ కాల్పుల్లోనే వారు మరణించారని ఒప్పుకున్నారు. యూపీలో రైతురుణాలు మాఫీ చేస్తామన్న కేంద్రం మిగతారాష్ట్రాల్లో కూడా దాన్ని అమలు చేయాలని రైతులు ఒత్తిడి తెస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌రైతులు మొన్నమొన్నటివరకు మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే.. గతేడాది రూ15 వేలున్న మిర్చిధర అకస్మాత్తుగా తగ్గి మూడువేలకు పడిపోవడంతో ఈ ఆందోళనలు జరిగాయి. అయితే పంట విస్తీర్ణం పెరగడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ప్రభుత్వం సన్నాయినొక్కులు నొక్కుతున్నప్పటికీ పంటవేస్తున్న సమయంలోనే వ్యవసాయ అధికారులు ఎందుకు ఈ విషయంపై హెచ్చరించలేదని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. ఇకరాష్ట్రంలో సీమజిల్లాలు కరువుతో సతమతమవుతున్నాయి. వాటిగురించి పట్టించుకునే నాధుడే లేడు..పశువుల మేతలేక , పొలాలు పండక, రైతులుకూడా కూలీలుగా మారి పొరుగురాష్ట్రాలకు వలస పట్టినా అధికారులు కిమ్మనడం లేదు. ఉత్తరాది రాష్ట్రాల్లో పెల్లుబుకుతున్న రైతు ఆగ్రహాన్ని పసిగట్టిన ప్రభుత్వం రైతు సమావేశాలను ఏర్పాటు చేస్తోంది. తెలుగుదేశం ప్రభుత్వం రైతురుణాలు మాఫీచేస్తుందని గద్దెనెక్కిన చంద్రబాబు రూ. 87 వేల కోట్ల రుణమాఫీలు చేయవలసి ఉండగా, దఫాలువారీగా ఆయన చేసిన మాఫీ కేవలం రూ.8 వేల కోట్లు మాత్రమే...ఏది ఏమైనా,సకల జీవులకు అన్నంపెట్టే రైతులను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల తర్వాత ఉసురుపెట్టడం పాలుతాగి తల్లి రొమ్ముగుద్దినట్లుగా ఉంది. కంచంముందు కూర్చొనే ప్రతిఒక్కరూ అన్నదాతకు అండగా నిలవాలి.. ఈ ప్రపంచంలో రైతుమాత్రం చిరస్మరణీయుడిగా ఉండాలని యావత్ జగత్ కోరుతోంది.



కాటూరు రవీంద్ర త్రివిక్రమ్
కన్సల్టింగ్ ఎడిటర్, హైకోర్టు న్యాయవాది
98495 68901/83309 68901
katuruRavindraTrivikram@gmail.com

# పౌరులు-చట్టాలు

## Law-Citizen

**15** భారతరాజ్యాంగ అధికరణం 16(2) కూడా విచక్షణారాహిత్యానికి సంబంధించిందే. దీని క్రింది ఏ పౌరుడూ, ప్రభుత్వం సంస్థల్లో కేవలం మతం, జాతి, కులం ,వంశం, జన్మస్థలం స్త్రీ పురుష తారతమ్యం వంటి కారణాలతో ఉద్యోగ నియామకాలకు గల అవకాశాలను పోగొట్టుకోరాదు. అధికరిణలు 16(1) , 16(2) ద్వారా లభించిన హామీలు,హక్కులు కేవలం ప్రభుత్వ సంస్థలకు వర్తిస్తాయి. వీటిద్వారా సమాన అవకాశాలు కలుగుతాయి. కాబట్టి, ప్రభుత్వం తన ఉద్యోగాలకు సంబంధించిన నియమాలు, నిబంధనలు, అర్హతల రూపకల్పనకు ఇవి ప్రతిబంధకం కావు. ఉద్యోగాల కోసం ఎంతమంది అభ్యర్థులైనా హాజరు కావచ్చు. ఎంపిక ఏకపక్షంగా అన్యాయంగా ఉండకూడదు.



ఈ రెండు అధికరణలూ క్రింది అంశాలకు వర్తిస్తాయి.

1.ప్రారంభనియామకం(initial appointment)
2.పదోన్నతులు
3. ఉద్యోగం నుండీ తొలగింపు మరియు
4. జీతాలు ఇంక్రిమెంట్లు, శెలవులు,గ్రాట్యుటీ, పెన్షన్ వగైరాలకు సంబంధించిన విషయాలు

మినహాయింపులు : అధికరణం 16(3) , 16(5) సమానత్వానికి కొన్ని మినహాయింపులు ఇచ్చింది

1. అధికరణం 16(3) క్రింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల నియామకాలకు సంబంధించి ప్రభుత్వ అధీనంలో గల స్థానిక సంస్థల్లో నియమనిబంధనల అమలుకోసం పార్లమెంటు ఏదైనా చట్టం చేయవచ్చు.

2) అధికరణం 16(5) క్రింద మతసంస్థ, మరే ఇతర సంస్థల నిర్వాహకులకు అదేమతానికి చెందిన వారిని నియమించడానికి చేసే చట్టం చెల్లుబాటవుతుంది. ఉదా : హిందుదేవాలయాల పుజారులు, మసీదుల ఇమామ్‌లు వగైరాల నియామకం. అధికరణం 16(4) క్రింది వెనకబడిన తరగతుల వారికి రిజర్వేషన్ కల్పించగల అధికారం ప్రభుత్వానికి ఉంది. అయితే ,సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం రిజర్వేషను మొదటి నియామకానికే తప్ప ప్రమోషన్లకు వర్తించదు.

సుప్రీంకోర్టు రిజర్వేషను సౌకర్యాన్ని రక్షణదళాల ఉద్యోగాలకు మినహాయించింది. కాబట్టి సైనికదళాల్లో భద్రతా దళాల్లో ఎలాంటి రిజర్వేషన్లూ ఉండవు. అలాగే రిసెర్చి, అభివృద్ధి సాంకేతిక రంగాలు బోధనా సంస్థల్లో ప్రొఫెసర్ల నియామకానికి రిజర్వేషన్లు వర్తించవని స్పష్టంచేసింది. క్రీమీలేయర్‌గా చెప్పబడే వెనకబడిన తరగతుల వారికి రిజర్వేషన్ లభించదు.

4 అస్పృశ్యతా నివారణ (17వ అధికరణం) : ఈ అధికరణం క్రింద అస్పృశ్యత అన్నిరూపాల్లో నిషేధించబడింది. అస్పృశ్యతకారణంగా అనర్హత కల్గించే ఏ చర్య అయినా చట్టప్రకారం శిక్షార్హమైన నేరం ఇందులో రెండు ప్రకటనలు ఉన్నాయి.

1 అస్పృశ్యత తొలగింపబడింది. ఏ రూపంలోనూ అస్పృశ్యత పాటించరాదు.

2 అస్పృశ్యత కారణంగా అనర్హత కల్గించే ఎలాంటి చర్య అయినా చట్ట ప్రకారం శిక్షార్హమైననేరం.

దీని ఆధారంగానే 1995లో పార్లమెంటు అస్పృశ్యతా నిరోధచట్టం చేసింది (untouchability (offcerces)Act 1955) దీని క్రింది అస్పృశ్యతకు సంబంధించిన నేరాలకు శిక్షవిధించ బడుతుంది 1976 సం॥ లో ఈ చట్టాన్ని పౌరహక్కుల పరిరక్షణ చట్టం (protection of civil rights act.1955) గాపేరు మార్చటంజరిగింది.

(సశేషం)

# ఓమెగా-3తో గుండె భద్రం

(మొదటిపేజీ తరువాయి)

రైతులందరూ లబ్ధి పొందుతున్నారన్నారు. ఒక మనిషికి రోజుకు 1.6 గ్రాముల ఒమేగా-3 ఫ్యాట్స్ అవసరం, చియా విత్తనాలలో 30 శాతం ఫ్యాట్స్ ఉంటాయి. అందులో దాదాపు 60శాతం ఉండే అల్ఫా లినోలినిక్ యాసిడ్ ఈసీఏను,డీహెచ్‌ఏగా మార్చి గుండెకు రక్షణ నిస్తుందన్నారు. ప్రతిరోజు 15 గ్రాముల చియా మన ఆహారంలో తీసుకోవాలని వారు సూచించారు. పంట పండిన తర్వాత శుద్ధీకరణ చేయనవసరం లేనందున రైతుల దగ్గర నుంచి ఈ గింజలను నేరుగా కొనుక్కోవచ్చున్నారు. 3 గ్రాముల చియాను ఒక గ్లాసు మంచినీళ్లలో వేసి పది నిముషాల తరువాత తయారైన జెల్‌ను తాగవచ్చు. చియాను ఫ్రూట్ జ్యూస్‌లలో, పెరుగులో, మజ్జిగలో, బేకరీ ఫుడ్స్‌ల్లోనే కాకుండా దాదాపు అన్ని ఆహార పదార్థాలలో దీన్ని ఉపయోగించవచ్చుని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.




**నలుపు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోని ప్రజల్లో ఒమేగా 3 వాడకం చాలా తక్కువగా ఉంది.**

### యోగాతో ఒత్తిడికి దూరం

నగరజీవితాలు తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాయి. కొద్దిగా చిన్నపాటి ఒత్తిడి మంచిదే. దీంతో దైనందిన జీవితంలో ప్రజలు రాణిస్తారు. అయితే ఒత్తిడి అధికమైతే ఇది మానసిక,శారీరకం పై ప్రభావం చూపిస్తుంది. దీన్ని అధిగమించటం ఒక ఛాలెంజ్. ఈ తరంలో పుట్టిన దగ్గర నుంచి ఇది జీవితంలో ఒక భాగం అయిపోయింది. ఎల్‌కేజీ చదువుతున్న చిన్నారులు కూడా శక్తికి మించిన చదువుతో ఒత్తిడికి గురవుతున్నారు. ఉద్యోగుల తమ టార్గెట్లను అందుకోవడం కోసం, సీనియర్ సిటిజన్లు తమ బాధ్యతలను నిర్వహించడంలోనూ మానసిక, శారీరక ఒత్తిడికి లోనవుతున్నారు. దీనివల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది. ఒత్తిడికి గురైనపుడు మన శరీరంలో ఎన్నో రకాల రసాయన చర్యలు జరుగుతాయి. ఇవి వాటంతట అవే సద్దుమణుగుతాయి. అయితే ఎక్కువ కాలం ఒత్తిడి వల్ల జ్ఞాపక శక్తి తగ్గటం, జీర్ణక్రియలు సక్రమంగా జరగక పోవటం,రోగ,నిరోధక శక్తి తగ్గటంతో పాటు రక్తపోటుకు నిద్రలేమికి దారి తీస్తుంది. మన శరీరంలోకి ప్రవేశించే వేర్వేరు వ్యాధి కారకాల వల్ల శరీరంలో అనేక రసాయన మార్పులు జరిగి చివరకు వ్యాదిగ్రస్తులుగా మారతాము. వీటిని అడ్డుకోవాలంటే ఒమేగా-3 కొవ్వు పదార్థాలు కలిగిన చియాను ఆహారంలో తీసుకోవడం చాలా అవసరం. మన మెదడులోని న్యూరాన్‌లు (సూక్ష్మ నాడీకణాలు) ఒమేగా-3 కొవ్వుతో చేయబడి ఉండి ఒత్తిళ్ల నుంచి సంరక్షిస్తాయి. మన న్యూరాన్‌లను ఆక్సీకరణ చెందకుండా కాపాడేవి.డి.హెచ్.ఎ., ఈపిఎ, ఇవి మన ఆహారంలో సరైనపాళ్లలో ఉన్నపుడు శరీరంలోని కణాల క్షయాన్ని అరికట్టవచ్చు. ఈ ఒత్తిడిని జయించడానికి పూర్వకాలంనుంచి భారతీయులు యోగాను సాధన చేస్తున్నారు. జీవన విధానంలో మార్పులు చేసుకోవటం, ఒత్తిళ్లను అధిగమించటంవల్ల ఆరోగ్యంను మెరుగుపర్చుకోవచ్చు. తద్వారా సంతోష జీవితాన్ని ఆస్వాదించవచ్చు. రోజువారీ సరైన ఆహారం తీసుకోవటం, వ్యాయామం చేయటంతో ఒత్తిళ్లను అదుపులో ఉంచుకోవచ్చు.

**యోగా :** యోగాతో లోతైన ఉచ్ఛ్వాస, నిచ్ఛ్వాసలు మెల్లి మెల్లిగా మన శరీరాన్ని కదించటంతో అంతర్గంతంగా అవయవాలు శుభ్రపడతాయి. ధ్యానంతో ఏకాగ్రత, మనస్సు నిశ్చలంగా, నిర్మలంగా రూపొందుతుంది. యోగా ప్రాక్టీసుతో శారీరక శక్తిని పొందవచ్చు. అష్టాంగవిన్యాసాలు , సూర్యనమస్కారాలు శక్తిని, శారీరక ధృడత్వాన్ని పెంచుతాయి. ఒమేగా -3 కొవ్వు పదార్థాలు, ప్రోటీన్లు శరీర జీవన క్రియలను మెరుగు పరచి ధృడమైన కండరాలను పెంచుతాయి. ఎంజైములు ప్రక్రియలు, కండరాల ఉత్పత్తి చేయటం వంటివి సరైన ప్రోటీన్లు,పోషక పదార్థాలు తీసుకున్నపుడు మాత్రమే జరుగుతాయి. వ్యాయామం చేసే సమయంలో ఒకేసారి కండరాలు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి సమయంలోనూ, నొప్పులను తగ్గించడానికి ఒమేగా-3, మహత్తరమైన ఔషదంగా చెప్పవచ్చు. యోగా తరువాత చియా జెల్‌ను తాగితే అత్యంత ఆరోగ్యదాయకం. యోగా, చియా వినియోగంతో అలసట మటుమాయం అవ్వడమే కాకుండా మానసిక ఒత్తిడిని తగ్గించి,రోజంతా ఉల్లాసంగా గడపటానికి దోహదపడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# ఇస్లాం అంటే శాంతి

**అస్సలాం.. అలైకుం...**
**ఒ రహ్మతుల్లాయి ఒబరకాతహు....**

ఇస్లాం అంటే శాంతి .. పవిత్ర ఖురాన్‌లో శాంతి, న్యాయం, స్వేచ్ఛ,సమానత్వంను పేర్కొనే వందలాది వచనాలు ఉన్నాయి. ఈ భూగోళంపై 200 కోట్లమంది ముస్లింలు ఉన్నారు. అయితే పిడికెడు మంది స్వార్ధరాజకీయాల కోసం ఇస్లాంను ప్రతిష్టను దెబ్బ తీస్తున్నారు. కొన్నిసార్లు భావోద్వేగ పరమైన కారణాలతో ఉగ్ర చర్యలకు పాల్పడుతున్నారు. శాంతికి, మానవత్వానికి రాయబారులుగా ఉన్న ముస్లింలు, వాస్తవాలు మాట్లాడే తెగువ ప్రదర్శించాలని ప్రపంచప్రజలు కోరుతున్నారు. కొందరు మత ఛాందన వాదులు అమాయక యువతను తప్పుదారి పట్టిస్తున్నారు.. ఇస్లాంను వక్రీకరించి కొందరు పాల్పడుతున్న ఈ చర్యలను, ధోరణిని ప్రపంచదేశాలు ఖండిస్తున్నాయి.



**జీహాద్ అంటే ఏమిటి ?**

జీహాద్ అంటే పవిత్ర యుద్ధం అని అర్థం ..యుద్ధం ఎవరిపైనా ?యుద్ధం మనలోని స్వార్థ, కుటిల, సంస్కారహీన గుణాలపైనే అని ఇస్లాం బోధిస్తోంది. పవిత్ర యుద్ధంపేరుతో అమాయకులను బలికొనడాన్ని ఇస్లాం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. హింసకు పాల్పడటం మహాతప్పిదమని చెబుతోంది. భాషలు వేరైనా మానవులంతా పిలిచే, కొలిచే దైవం ఒక్కరేనని ఇస్లాం చెబుతోంది. ఇస్లాం చరిత్రలో దేవుడిపేరిట జరిగే అకృత్యాలకు తావులేదని, ఇరవై ఒక్కటవ శతాబ్ధంలో మాత్రమే హింసాత్మక ధోరణులు ప్రబలాయని మతపెద్దలు చెబుతున్నారు.

**రంజాన్ మాసంలో ఉపవాసం ఎందుకు ?**

చంద్రమానం ప్రకారం ఏడాదిలో ఒక్క నెలైనా దేవుడిని స్మరిస్తూ ఉండకపోతే మనిషి సమాజానికి దూరమవుతాడని, ఎదుటిమనిషి కష్టసుఖాలను అర్థం చేసుకోకుండా మొద్దుబారి పోతాడనే ఉద్దేశ్యంతో రూపొందించినవే అని చరిత్రకారులు చెబుతారు. సూర్యోదయానికి ముందే భోజనం చేసి పగలంతా దివ్య ఖురాన్‌ను పఠిస్తూ, మానసికంగా దేవునికి దగ్గరగా నిలవాలని రంజాన్‌మాసం చెబుతోంది. దీంతో కుటుంబంతోనూ, సమాజంతోనూ దగ్గర సంబంధాలు ఏర్పడి మనస్సు, శరీరం,ఆత్మలు పరిశుద్ధంగా ఉంటాయి. ఎదుటివారి ఆకలి, అవసరం, వేదన అర్థం అవుతాయి. పగలంతా ఉపవాసం ఉండటంతో దేహానికి ఇంజన్ లాంటి జీర్ణవ్యవస్థ శుభ్రపడుతుంది. శారీరక, ఆత్మీయ క్రమశిక్షణ అలవడుతుంది. దీంతో అనవసరమైన కోర్కెలు తగ్గి జీవితం సంక్లిష్టంగా మారి లేనిపోని ఒత్తిడులు లేకుండా సంతోషంగా ఉండవచ్చు.

**ఖుదాఫీజ్...**

**- ఖాన్**

## మటన్ హలీమ్



**కావలసినవి :** మటన్-1 కే.జి. బాస్మతి బియ్యం-1 కప్పు, గోధుమపిండి-1 కప్పు, దాల్చినచెక్క- ఒక ముక్క, లవంగాలు-4చ ఏలకులు-4, జీలకర్ర- అర టీ స్పూను, గులాబీ రేకులు- 1 టీ స్పూను, ఎండుమిరపకాయలు-2, అల్లం పేస్ట్-1 టీ స్పూను, ఉల్లి తరుగు-1 కప్పు, జీడిపప్పులు- గుప్పెడు, బాదంపప్పులు- గుప్పెడు, నెయ్యి- అరకప్పు, రిఫైండ్ ఆయిల్-4 టీ స్పూన్లు, నీళ్ళు- 2 కప్పులు, కొత్తిమీరతరుగు- 2 టీ స్పూన్లు, ఉప్పు- తగినంత

**తయారి :** మటన్ శుభ్రపరచి నీళ్ళుపోసి ముక్క మెత్తబడే వరకు (దాదాపు 5 గంటల సమయం) ఉడికించాలి. బాస్మతి బియ్యం ఒక గంట పాటు నానబెట్టి మటన్‌లో కలపాలి. మటన్, బియ్యం కలిశాక గోధుమ పిండిని కలపాలి. ఈ మిశ్రమాన్ని పేస్ట్ తయారయ్యేవరకు కలుపుతూ వుండాలి.

మిశ్రమమంతా పేస్ట్‌లా తయారయిన తరువాత నెయ్యి మసాలాదినుసులన్నీ కలిపి ఉడికించాలి. బాణలిలో నూనె వేడిచేసి తగిరిన ఉల్లి గడ్డ, అల్లం పేస్ట్ కలిపి వేయించి పక్కనుంచుకోవాలి. ఒక బౌల్‌లో మలీమ్ తీసుకుని వేయించిన ఉల్లిగడ్డ, కొత్తిమీర తరుగు పైన చల్లి నెయ్యి రెండు టీ స్పూన్లు వేసుకుని వేడివేడిగా తింటే బాగుంటుంది.

# రైతులపై కాల్పులు...

- 12 న రాష్ట్ర వ్యాప్త ఆందోళన
- సీపీఐ,సీపీయం నేతలు కె.రామకృష్ణ, పి. మదు పిలుపు
- రాయలసీమ కరువు రైతుల సదస్సు సక్సెస్

**కడప :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోయి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. బీజేపీ అధికారంలోని మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్రతో పాటు, పంజాబ్, తమిళనాడు రాష్ట్రలలోని రైతాంగం రోడెక్కి నిరసనలు తెలుపుతుంటే పోలీసులు లాఠీ ఛార్జీలే చేస్తున్నారు.... మధ్య ప్రదేశ్‌లో పోలీసులు కాల్పుల జరిపి ఆరుగురు అన్నదాతలను పొట్టనపెట్టుకున్నారు..... ఇందుకు నిరసనగా ఈ నెల 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ,సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు పిలుపునిచ్చారు. కడపలో శుక్రవారం రహమతీయ ఫంక్షన్ ఫ్యాలెస్‌లో రాయలసీమ కరవు రైతుల సదస్సును సీపీఐ కడప జిల్లా కార్యర్శి జి.ఈశ్వరమ్మ, సీపీయం జిల్లా కార్యదర్శి కె.ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాల నుంచి పెద్ద ఎత్తున రైతాంగం తరలివచ్చి సదస్సును విజయవంతం చేశారు. రాష్ట్రంలోని కరువు సమస్యలపై సీపీఐ, సీపీఎంలు రెండు మాసాలుగా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నాయని రామకృష్ణ, మధు అన్నారు.రైతాంగాన్ని, వ్యవసాయ కార్మికులను చేతి వృత్తుల వారిని ఆదుకోవాలని, అనంతపురం కలెక్టరేట్ ఎదుట మే 16,17 వ తేదీల్లో బైఠాయింపు కార్యక్రమాన్ని ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకు నిర్వహించామన్నారు. ఆపై మే 24 న సీమలోని 4 జిల్లాల్లో

నిత్యం అవినీతి గురించి మాట్లాడే చంద్రబాబు తెలుగుదేశం పార్టీలోనూ, రాష్ట్ర ప్రబుత్వంలోనూ భాగస్వాములుగా ఉన్న అవినీతిపరులకు మాత్రం అండగా నిలుస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. వేల కోట్ల ఈ భూకుంభకోణం గురించి చంద్రబాబు ఎందుకు మాట్లాడటం లేదని, పార్టీపరంగా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే దీపక్‌రెడ్డిని సస్పెండ్ చేసి నిజంగా కుంభకోణాలకు పాల్పడ్డారా? టీఆర్ఎస్ వారు రాజకీయం టీడీపీ నాయకులకు పరిపాటిగా మారాయన్నారు. ఎన్నికల్లో రైతుల అప్పులు తీరుస్తామని, నిరుద్యోగ,భృతి, ఉద్యోగాలు కల్పిస్తామని, అరచేతిలో వైకుంఠాన్ని చూపించి అధికారంలోకి వచ్చారన్నారు. 30 లక్షల ఉద్యోగాలు ఎ్కడ ఉన్నాయని, ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండు చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రుణమాఫీని వ్యతిరేకించిన బీజేపీ ఉత్తరప్రదేశ్ ఎన్నికల సందర్భంగా అదే రుణమాణీ అస్త్రాన్ని ప్రయోగించిందన్నారు. బీజేపీ అధికారంలో వున్న రాస్ట్రాల్లో రైతాంగం రుణమాణీ చేయాలంటే వారి ప్రాణాలు తీస్తున్నారని ఎండగట్టేందుకు రైతాంగానికి అండగా ఉండేందుకు ఈ నెల 12న రాష్ట్రంలోని 13 జిల్లాలో నిరసన చేపడుతున్నామన్నారు.

# బ్రిటన్‌లో హంగ్



**కన్జర్వేటివ్ 318**
**లేబర్‌పార్టీ 261**
**ఎన్‌సీపీ 34**
**ఇతరులు 30**
**నాలుగు స్థానాల్లో జరగని ఎన్నికలు, మూడు స్థానాల్లో వెలువడని ఫలితాలు**

**లండన్ :** ఒకపక్క బ్రెగ్జిట్‌పై నిర్ణయం తీసుకునేందుకు సిద్ధపడుతున్న నేపథ్యంలో మరోపక్క రాజకీయ అనిశ్చితి బ్రిటన్‌ను ముంచెత్తింది. బ్రెగ్జిట్‌పై ప్రజాభిప్రాయాన్ని అనుసరించాలని, ఇందుకు ప్రజల మద్దతు లభిస్తుందని భావించే కన్జర్వేటివ్ పార్టీ మధ్యంతర ఎన్నికలకు సిద్ధపడింది. బ్రెగ్జిట్‌పై తన నిర్ణయానికి ప్రజలు మద్దతిచ్చి తనను బలపరుస్తారని ప్రధాని థెరిస్సా మే కన్నకలలు కల్లలయాయి. ప్రజల నిర్ణయంతో కన్జర్వేటివ్ పార్టీ కంగుతిన్నది. జరిగిన ఎన్నికల్లో హంగ్ పార్లమెంట్ దిశగా ఫలితాలు రావడంతో ప్రధాని థెరిస్సా నాయకత్వంలోని కన్జర్వేటివ్ పార్టీ డీలాపడింది. 650 స్థానాలున్న బ్రిటన్ పార్లమెంట్‌లో మెజారిటీకి అవసరమైన 326 స్థానాలకు ప్రధాన పార్టీలన్నీ సుదూరంగా ఆగిపోయాయి. ఫలితాలు వెలువడిన మేరకు పాలక కన్జర్వేటివ్ పార్టీకి 318 సీట్లు రాగా, ప్రతిపక్ష లేబర్ పార్టీకి 261 స్థానాలు, ఎన్‌సీపీకి 34 స్థానాలు లభించాయి. లిబరన్ డెమొక్రాటిక్స్‌కు 12, నార్ధరన్ ఐర్‌ల్యాండ్ డెమొక్రాటిక్ పార్టీకి 10 స్థానాలు దక్కాయి. ఇంకామ మరికొన్ని స్థానాలు వెలువడాల్సిన ఉన్నప్పటికీ హంగ్ తప్పనిసరి తేలిపోయింది. మైడెన్‌హెడ్ స్థానం నుంచి థెరిస్సా మే 37, 780 ఓట్ల మెజారిటీలో గెలుపొందారు. లేబర్ పార్టీ నేత జెరెమీ కొర్బిన్ ఉత్తర లండన్ ప్రాంతంలోని ఇస్లింగ్టన్ నార్త్ స్థానంలో 40,086 మెజారిటీతో విజయం సాధించారు.'ఈ సమయంలో దేశానికి స్థిరత్వం అవసరం ఆ స్థిరత్వాన్ని పొందేలా కృషిచేసే బాధ్యత ఇప్పుడు కన్జర్వేటివ్ పార్టీపై ఉందని తన విజయోత్సవంలో థెరిస్సా మే అన్నారు. ఫలితాలెలా ఉన్నా వాటితో సంబంధం లేకుండా కన్జర్వేటివ్ పార్టీ సిర్థంగా ఉంటుందని ఆమె చెప్పారు. ఫలితాలు నమ్మశక్యంగాని విధంగా ఉన్నాయని, వెంటనే ప్రధాని పదవికి తెరిసా రాజీనామా చేయాలని కొర్బిన్ డిమాండు చేశారు. 'రాజకీయాలు మరాయి. ప్రజలు చెప్పాల్సింది. చెప్పేశారు. ఫలితాలు చూసి తాను ఎంతో గర్వపడుతున్నానని, ప్రజల విశ్వాసం పొందెందుకు ప్రధాని ఎన్నికలకు వెళ్లారు. ఇప్పుడు ఆ విశ్వాసాన్ని కోల్పోయారని ఆయన అభిప్రాయపడ్డారు. అంతకు ముందు ట్విటర్‌లో ఆయన 'బ్రిటన్ రాజకీయాలను లేబర్ పార్టీ మార్చేసిందని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో బ్రెగ్జిట్ చర్చలను నిర్వహించేందుకు తనకు శక్తి నివ్వాల్సిందిగా మే ఓటర్లక విజ్ఞప్తిచేశారు. పూర్తి ఫలితాలు వెలువడేసరికి కన్జర్వేటివ్ పార్టీకి 322 సీట్లు రావచ్చునని భావిస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో (2015 331 స్థానాలు సాధించి అధికారాన్ని కన్జర్వేటివ్ పార్టీ సాధించింది. ఈ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే, బ్రెగ్జింట్ కీలక పాత్ర పోషించిందని స్పష్టమవుతోంది. నార్త్ బర్‌ల్యాడ్ కు చెందిన డెమొక్రాటివ్ యూనియనిస్ట్ పార్టీకి చెందిన పదిమంది పార్లమెంట్ సభ్యుల మద్దతుతో కన్జర్వేటివ్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశాలున్నాయని రాజకీయ పండితుడు భావిస్తున్నారు.

## ఐనవోలులో ఉచిత వైద్యశిబిరం



**రా.వా.ప్రతినిధి, రాయపూడి :** మందడం హాసిని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఐనవోలులో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తు న్నామని డాక్టర్. రహీం బాషా తెలిపారు. నిష్ణాతులైన స్త్రీప్రసూతివైద్యులు, కంటి , పిల్లల వైద్యం ,జనరల్ ఫిజియన్ వైద్యులు దీనిలో పాల్గొంటారని, స్థానికులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఆదివారం ఉదయం 9 గం॥ నుంచి మధ్యాహ్నం 1గం॥ వరకు డాక్టర్లు అందుబాటులో ఉంటామన్నారు.


సమ్మర్ కోచింగ్
రాజధాని వార్తలు
రాయపూడి,పరిసర ప్రాంత గ్రామస్తులకు శుభవార్త
10వ తరగతి ఆపై చదివిన విద్యార్థులకు
అతి తక్కువ ఖర్చుతో MS office,DTP, ఇంగ్లీషు, తెలుగు నేర్పబడును.
94406 62699

# ఆరోగ్యానికి ఇంటి వైద్యం



Dr. DWIBHASHYAM KASI VISHWANATH TEJASWI
B.A.M.S
CHINTALURU AYURVEDA PHARMACY
9032990138/ 9393990138
email:
dr.d.vishwanath@gmail.com

**వాము :** కడుపు ఉబ్బరము, విరేచనములు గ్యాస్‌లను తగ్గిస్తుంది. వాముతో చేసిన అజామోదార్కము (వాము వాటర్) ఔన్స్ నీళ్లలో 2 చెంచాలు వేసుకుని భోజనం తరువాత తీసుకుంటే అజీర్ణమును దానివల్ల వచ్చిన విరోచనములు తగ్గుతాయి. వాముతో చేసిన చారు రుచిగా వుండటమే కాకుండా కడుపులోని నులి పురుగుల్ని నిర్మూలిస్తాయి.

**మెంతులు :** వీటివల్ల వాత, పిత్త కఫములు తగ్గి బాగా ఆకలిని పుట్టిస్తుంది. మెంతి ఆకుల్ని మెత్తగా రుబ్బి కొబ్బరినూనె కలిపి ఉడికించి దాన్ని సగ్గడ్డలు, కురుపులుపై వేసి కట్టినట్లయితే అవి పగిలి తొందరగా తగ్గుతాయి. ఈ మెంతిపొడి కొంచెం మజ్జిగతో తీసుకుంటే అజీర్తి విరోచనాలు తగ్గుతాయి. వేడి తగ్గి దాహం కూడా తగ్గుతుంది. అంతే కాకుండా ఇలా మజ్జిగతో తీసుకుంటే శరీరంలో క్రొవ్వు తగ్గటమే కాకుండా మూత్రంలో మంట కూడా తగ్గుతుంది. రోజూ 25 గ్రాముల మెంతి పొడిని రెండు భాగాలుగా చేసి ఉదయం, సాయంత్రం మంచి నీటితో తీసుకుంటే మధుమేహ వ్యాధి అదుపులో వుంటుంది.

**జీలకఱ్ఱ :** మూత్రాశయంలో రాళ్ళు వున్నవాళ్ళు దీన్ని చూర్ణాన్ని తీసుకుంటే రాళ్ళు తొలగిపోతాయి. ఆహారపదార్థాల్లో దీన్ని తప్పక వాడతారు. మంచి రుచిని కలిగిస్తుంది. ఆహార పదార్థాల్లో ఏదయినా విషదోషాలు ఉంటే వాటిని నివారిస్తుంది.

దాల్చిన చెక్క, లవంగములు, ఏలకులు, జాజికాయ, జాపత్రి, గసగసాలు, కరక్కాయ, తానికాయ, ఉసిరికాయ, గన్నేరు, ఉత్తరేణు, తుంగ గడ్డలు, తిప్పతీగె, కరివేపాకు, పుదీన, సోంపు, తమలపాకులు, ఇలా ప్రతిదీ కూడా మందుగా ఉపయోగించవచ్చు అనేది ఆయుర్వేద శాస్త్రంలో చెప్పబడింది.

**ఉప్పు :** ఇక ఉప్పు విషయానికి వస్తే దీన్ని లవణం అని కూడా అంటారు. ఈ లవణాల్ని 6 రకాలుగా విభజించారు. 1. సైంధవ లవణము, 2. సాముద్ర లవణము, 3. బిడా లవణము, 4. సౌవర్చ లవణము, 5. రోమక లవణము, 6. జౌద్భి లవణము.

లవణములన్నింటిలో సైంధన లవణము మంచిది. గుండె జబ్బు కలవారు. బి.పి. ఉన్నవారు ఉప్పును పూర్తిగా తగ్గించెయ్యమంటారు. ఇలాంటి సందర్భాలలో సైంధన లవణం కొద్దిగా వాడవచ్చు. దీనికి ఆహారాన్ని సులభంగా జీర్ణం చేసే శక్తి వుంది. చలువ చేస్తుంది. కళ్ళుకు చాలా మంచిది.

**సాముద్రలవణం :** దీన్ని సముద్రంలో నీటిని ఎండబెట్టి తయారు చేస్తారు. అందుకే దీన్ని సముద్ర లవణం అంటారు. మనం ప్రతిరోజు వాడే ఉప్పు ఇది. ఈ రోజుల్లో ఈ ఉప్పును మన శరీరానికి కావలసిన అయోడిన్ మొదలగు వాటిని కలిసి తయారుచేసి దాన్ని బజారులో అమ్ముతున్నారు. కానీ సౌవర్చ లవణం, బిడాలవణం, రోమక లవణాలను సూరేకారంతో తయారు చేయటం వల్ల వీటిని మనం ఆహార పదార్థాలలోకి వాడం.

ఈ రకంగా మనం నిత్యం వాడే దినుసుల్లోనే ఇంత ఔషధ గుణాలు వుంటే ఇంక ఎన్నో రకాల మూలికలు వాటి యొక్క ఔషధ గుణాలు ఆయుర్వేదంలో అద్భుతంగా చెప్పబడ్డాయి. ఇలా సృష్టిలో లభించే ప్రతి చెట్టులోనూ ఔషధ గుణాలు ఉన్నాయి అని మన ప్రాచీన వైద్యం అయిన ఆయుర్వేద శాస్త్ర చక్కగా చెప్తుంటే ఇంకా ఈ మందులు వాడటం మంచిదా? కాదా? అనే సందేహం వదిలి నిస్సందేహంగా ఆయుర్వేదం మందులు వాడండి. ఆరోగ్యాన్ని తద్వారా ఆనందాన్ని పొందండి. ఆ భగవంతుడు మనల్ని ఆనందించమని, అనుభవించమని ఇచ్చిన వీటిని వదులుకుని ఎండమావుల వెంట ఎందుకు పరిగెట్టడం.

**ఉదా :** ఒక వ్యక్తి ఒక రోజు అడవికి వేటకు వెళ్ళాడు. అకస్మాత్తుగా అతన్నీ రెండు ఏనుగులు తరమసాగాయి. అతనికి ఏంచేయాలో తెలియక ఒక చెట్టు ఎక్కాడు. ఆ చెట్టు




కొమ్మకు వున్న తేనె పట్టు నుంచి తేనె ధారగా కారసాగింది. ఆ మనిషి ఆనందంగా ఆ తేనె త్రాగటం మొదలుపెట్టాయి. ఆ ఏనుగులు అతను ఎక్కిన చెట్టు కొమ్మల్ని గట్టిగా వూపటం మొదలుపెట్టాయి. ఇంతలో తేనెటీగలు ఆ వ్యక్తిని కుట్టడం మొదలు పెట్టాయి. ఈలోగా ఒక దేవత రథంలో వెళ్తూ ఆవ్యక్తిని చూసి అయ్యో! నాయనా పాపం చాలా బాధపడుతున్నావు. రా నా రథం ఎక్కు నేను నిన్ను రక్షిస్తాను అంది.

కానీ ఆ వ్యక్తి దేవత ఎన్నిసార్లు పిలిచినా తేనెధార అయిపోగానే వచ్చేస్తాను అని ఎన్నిసార్లు అడిగినా కొంచెం ఆగమ్మా, ఒక్క నిమిషం అని తేనెటీగలు కుడుతున్నా ఆ తేనె తాగుతూనే వున్నాడు. ఆఖరికి ఆ దేవతకి విసుగుపుట్టి వెళ్ళిపోతూ తేనెటీగలు అంతలా కుడుతున్నాయి. కొంచెంసేపు ఆగితే ఆ ఏనుగులు నిన్ను క్రింద పడేసి తొక్కి చంపేస్తాయి. అయినా ఆ తేనె మిదా వ్యామోహం నీకు పోలేదా? అని వెళ్ళిపోయింది ఆ దేవత.

ఇది నిజం చెప్పాలంటే మన జీవితమే. ప్రాపంచక సుఖాలను వదిలి బ్రహ్మానందాన్ని పొందమని చెప్పే దేవతే ధ్యానం. మనం మన విలాసాల కోసం, భోగాల కోసం మనం సంపాదించే ధనమే తేనెధార, ఎమనం మన స్వంతంగా భావించే తల్లిదండ్రులు, భార్యా భర్త, పిల్లలు, బంధుమిత్రులు తేనె చుక్కలు. ఈ వ్యామోహంలో మనల్ని చుట్టిముట్టే కష్టాలే తేనెటీగలు పొంచివున్న ఏనుగులే మృత్యువు. కాబట్టి భగవంతుడు మనకు ప్రసాదించిన ప్రకృతిని కాపాడుకుంటూ ధ్యానాన్ని నిత్యం ఆచరిద్దాం. బ్రహ్మానందాన్ని అనుభవిద్దాం! ఒక మనిషి ఆనందంలో పడి అన్ని భోగాలు అనుభవించాడు. ఒకరోజు హఠాత్తుగా ఒక అగంతుకురాలు వచ్చి అతన్నీ ఆపింది. ఎవరు నువ్వు? అని అడిగాడా వ్యక్తి, హాయ్ (నా పేరు కర్మఫలం. నువ్వు వ్యామోహంలో పడి బోగలాలసుడవై అన్నీ అనుభవించావుగా. వ్యామోహం తీరాక నేను వస్తూ వుంటాను అని అతన్ని చావబాదింది. పాపం ఎన్నివిధాల ప్రయత్నించినా ఆ వ్యక్తి దాన్నించి తప్పించుకోలేక పోయాడు. కొన్ని రోజులు బాధించి కర్మఫలం వెళ్ళిపోతూ వ్యామోహం నేనూ ఎప్పుడూ కలిసి పనిచేస్తూ వుంటాము అంది. అప్పుడా వ్యక్తి నేనేమి వ్యామోహాన్ని పిలిచి అనుభవించలేదు అన్నాడు. నీది కానిది ఏది నీ దగ్గరకు వచ్చినా దాన్ని నువ్వు ఉచితంగా అనుభవిస్తే అది తప్పు. ఆ వ్యామోహంలో పడి నువ్వు చేసిన తప్పులకు శిక్షించటానికి నేను రాకా తప్పదు. కాబట్టి కర్మఫలం అనుభవించకూడదు అనుకుంటే వ్యామోహాలను దూరంగా ఉంచండి అని కర్మ మాయమైపోయింది. (సశేషం)



# రక్త దానం ప్రాణ దానం

రక్తదానం ప్రాణదానం. రోగ నివారణ కోసం ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే పద్ధతిని రక్త దానం అంటారు. 'అమ్మకం' అనకుండా 'దానం' అని ఎందుకు అన్నారంటే ప్రస్తుతం

## ఈనెల 14న రక్త దాన దినోత్సవం

ప్రపంచవ్యాప్తంగా ఉన్న నైతిక విలువల ప్రకారం ఒకరి శరీరంలో ఉన్న అవయవాలని (ఉ. కంటి పొర, చర్మం, గుండె మూత్రపిండం , రక్తం)మరొకరి అవసరానికి దాత స్వచ్ఛందంగా ఇవ్వాలే తప్ప వ్యాపార దృష్టితో అమ్మకూడదు. ఈ మూల సూత్రాన్ని అనుసరించి ప్రపంచంలో చాలా మంది రక్తాన్ని దానం చేస్తారు. ఒక లీటరు రక్తంలో 100 గ్రాముల కంటే ఎక్కువ రక్తం ఉంటే ఆ వ్యక్తికి రక్తం ఎక్కించవలసిన పని లేదు. ఎవరి రక్తంలో అయినా సరే లీటరు ఒక్కంటికి 60 గ్రాముల కంటే తక్కువ ఉంటే అది రక్తం ఎక్కించవలసిన పరిస్థితి. ఆపరేషన్లలో రక్తం బాగా పోయినప్పుడు, ప్రమాదాల బారినపడినప్పుడు రక్త స్రావం జరుగుతుంది. దీంతో కొత్త రక్తం ఎక్కించి రోగి ప్రాణాలను కాపాడుతారు.

### రక్తాన్ని నిల్వ చెయ్యటం

దానం చేసిన రక్తాన్ని అప్పటికప్పుడు, అక్కడికక్కడ వాడుకోవటం కష్టం. కనుక రక్తాన్ని ఏదో ఒక విధంగా నిల్వ చెయ్యాలి. రక్తాన్ని యధాతథంగా నిల్వ చెయ్యటం శ్రేయస్కరం కాదు. రక్తంలోని భాగాలని విడగొట్టి ఏ భాగానికా భాగాన్ని విడివిడిగా నిల్వ చేస్తారు. ఉదాహరణకి ఎర్ర కణాలని విడగొట్టి బీరువాలో నిల్వ చేస్తే 42 రోజులపాటు పాడు కాకుండా ఉంటాయి. అవే ఎర్ర కణాలని చల్లబరచి, గడ్డకట్టిస్తే 10 సంవత్సరాలు నిల్వ ఉంటాయి. సీరంను చల్లబరచి, గడ్డకట్టిస్తే ఒక సంవత్సరం పాటు నిల్వ ఉంటుంది. గ్లాబ్యులిన్‌లు శరీరాన్ని రోగగ్రస్తం కాకుండా కాపాడతాయి. ఆల్బుమిన్‌ను పొడిరూపంలో వెలికి తీసి నిల్వ చెయ్య వచ్చు.




ఇలా రక్తం లోని భాగాలని వీడదీసి నిల్వ చెయ్యటంలో కొన్ని లాభాలు ఉన్నాయి. సాధారణంగా రక్తాన్ని ఎక్కించవలసిన అవసరం చాలా అరుదుగా వస్తుంది. ఒకరి రక్తం మరొకరికి ఎక్కించేటప్పుడు అప్రమత్తతతో ఉండకపోతే కామెర్లు, ఎయిడ్స్ వంటి రోగాలు సంక్రమించే అవకాశం ఉంది.ఈ ప్రమాదాల నుండి తప్పించుకుందుకి ఎవరి రక్తం వారే, బ్యాంకుల్లో దాచుకుని, అవసరం వెంబడి వాడుకుంటారు. ఇది ఒక కొత్త ఆలోచన.. రక్త దానం చేస్తామని ముందుకొచ్చేవారు చాలా తక్కువ. వందమందిలో అయిదుగురు మాత్రమే రక్త దానం చేస్తామని ముందుకి వస్తున్నారు. ఇలా సరఫరా ఒక పక్క తగ్గిపోతూ ఉంటే మరొక పక్క నుండి వృద్ధుల జనాభా పెరుగుతోంది. రక్త దానం పుచ్చుకునే వారిలో ఎక్కవ భాగం వయ్సు మళ్ళిన వారే.కనుక రక్తానికి ఎద్దడి రోజులు వస్తున్నాయి. దీనికి తోడు రవాణా ఇబ్బందులు, నిల్వ చెయ్యటంలో ఇబ్బందులు వల్ల కృత్రిమంగా రక్తం తయారు చెయ్యాలనే కోరిక పెరిగింది. దీంతో శాస్త్రవేత్తలు ఆ దిశలో ప్రయోగాలు జరుపుతున్నారు.

– బోస్

## పెళ్లికూతురి బంగారపు గౌను

చెన్నైలోని శరవణ స్టోర్స్ యజమాని శరవణ అరుల్స్ కుమార్తె వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. వివాహానికి ప్రత్యేకంగా తయారు చేయించిన బంగారపు గౌను ఖరీదు రూ.13కోట్లు.ఈ

మధ్యకాలంలో ఇంత వైభవంగా పెళ్లిళ్లు జరగలేదని చెబుతున్నారు. ఈ పెళ్లికి రాజకీయనాయకులు, స్టాలిన్‌కూడా హాజరయ్యారు. సినీరంగానికి చెందిన హన్సిక, తమన్నాలు బ్రాండ్ అంబాసిడర్‌లుగా వ్యవహరించగా, ప్రభు, మాధవన్, జీవా, రాయ్‌లక్ష్మీ, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు. జూన్ 4న ఐటీసీ గ్రాండ్‌లో జరిగిన ఈ పెళ్లి ఆహ్వానితులను ఆనందపరిచింది.

# పైనపటారం... లోన లీకేజీలు

## అభద్రతలో ఉద్యోగులు


పైనపటారం లోన లీకేజులుగా మన కలల రాజధాని కనిపిస్తోంది. నైరుతిరుతుపవనాలు మన రాష్ట్రాన్ని చేరకముందే కురిసిన చిన్నపాటి వర్షానికి నాలుగు విభాగాల్లో లీకులు.. విద్యుత్ శాఖలో ఏకంగా పనికి అంతరాయం కలిగిందంటే కుట్రలు,కుతంత్రాలంటూ ఎన్ని చెబుతున్నా ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఇది మాయని మచ్చే..


నిన్నటివరకు భారీ ఎండలతో ఏసీలు సరిగా పనిచేయక ఉక్కిరి బిక్కిరైన రాష్ట్ర ఉద్యోగుల కోసం సచివాలయంలోని అంతర్గత రోడ్లపై ట్యాంకర్‌తో నీళ్లు చిమ్మించారు. ఏదో కాస్త చల్లబడింది, ప్రాణానికి హాయిగా ఉందనుకుంటే బయటివర్షంకంటే లోపలి వర్షం ఎక్కువగా ఉందటు సచివాలయ ఉద్యోగులు జోక్‌లు పేలుస్తున్నారు.



చదరపు అడుగు మిగతాచోట్ల రూ.15 వందలకు కడుతుండగా,తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీలను మాత్రం అక్షరాల పదివేలరూపాయలకు కట్టించారు. ఈ ఖర్చుపై రాష్ట్రంలోని ప్రతిపక్షాలన్నీ నెత్తీనోరూ బాదుకుంటే అంతర్జాతీయ ప్రమాణాలతో కట్టిస్తున్నామని ప్రభుత్వం సగర్వంగా ప్రకటించింది. ఆధునిక సాంకేతికతతో రూ. 900కోట్లు ఖర్చుపెట్టినిర్మాణం సాదాసీదా వర్షానికి జలమయమైంది. సచివాలయంలోని 4వ బ్లాకులో వర్షపునీరు చేరడంతో రెవెన్యూ ఉద్యోగుల పనికి ఆటంకం కలిగింది. ఏసీ పైపు లీకేజీతో అసెంబ్లీలోని జగన్ చాంబర్‌లోకి చేరిన నీటిని బక్కెట్లతో తోడివేయవలసి వచ్చింది. దాదాపు నాలుగు శాఖలు ఈ వర్షపునీళ్లతో పనులకు అంతరాయం కలిగింది. మరో రెండురోజుల్లో నైరుతి రుతుపవనాలతో భీకరవర్షాలు వచ్చి, కొండవీటివాగు పొంగితే పరిస్థితి ఏంటని ప్రజలు వ్యధ చెందుతున్నారు. ప్రతిపక్షాలను చిత్తుచేసే చంద్రబాబు ఈ విషయంలో ఇంతవరకు నోరుమెదపకపోవడంతో కమీషన్లకు పాల్పడి నాణ్యతా ప్రమాణాలు పాటించలేదన్న ప్రతిపక్షాల వాదనకు బలం చేకూరుతోంది. సచివాలయం లీక్‌పై సోషల్ మీడియాలో జోక్స్ హల్ చల్ చేశాయి.

– ఖాన్





## సోషల్ మీడియా సెటైర్‌లలో కొన్ని..

'మీరు ఊహిస్తున్నట్లు చెంచా సిమెంటుకు బస్తా ఇసుక కలపలేదు. సచివాలయంలో కాగితపు పడవల పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పన జరిపించాలని మాత్రమే...ఇలా చేశాం..

'సార్ నాకు రెండు వారాలు లీవ్ కావాలి'

'రెండు వారాలా? ఎందుకు?'

"ఈత నేర్చుకోవడానికి సార్.. ఈ రోజు చూశారుగా, వర్షం వస్తే ఆఫీసులో కూర్చుని పనిచేయడానికి లేదు.. ఈదుతూ పనిచేయాలి!!'

"నిజమేనోయ్.. టెక్నాలజీ అందిపుచ్చుకోవాలి మరి!'

'అంతర్జాతీయ స్థాయంటే ఆమాత్రం ఉండొద్దూ!'

నాన్నారూ నాన్నారూ సచివాలయంలో పుష్కరాలు ఏర్పాటుచేస్తే ఎలా ఉంటదంటారు?

సహజంగా వాటర్ ఫాల్స్ అడవుల్లోనో, కొండలమీదనో ఉంటాయి. కానీ మన చంద్రన్న ఏకంగా అసెంబ్లీలోనే ఆ సౌకర్యాన్ని ఏర్పాటుచేశారు. అది కూడా బల్బుల నుంచి, ఫ్యాన్ల నుంచి, ఏసీల నుంచి ఈ అద్భుతాన్ని ఆవిష్కరించడమంటే మాటలు కాదు. బహుశా దానికోసం ప్రత్యేకమైన టెక్నాలజీ వాడి ఉండొచ్చు. ఈ వాటర్‌ఫాల్స్ కూడా అతి సహజంగా ఉండేలా చేయడం కోసం ప్రయత్నించిన తీరు నిజంగా ప్రశంసనీయం. అపార్థం చేసుకోకండి. వర్షాన్ని చూస్తూ పనిచేస్తుంటే ఆనందంగా ఉంటుంది అని అలా కట్టించాము. అంతే తప్ప తెలియకకాదు. అది లేటెస్టు టెక్నాలజీ అని తెలుసుకోండి. ఇక జగన్ చాంబర్లో అలా కావాలనే సహజ జలపాతం ఏర్పాటు చేశాం. ఆయనకు మా మీద కోపం ఎక్కువ కదా.. ఆయన మనసు ప్రశాంతంగా ఉండాలని అలా వర్షపు ధారలు పడే వీలు కల్పించాం. అంతేకానీ మీరు ఊహిస్తున్నట్లు చెంచా సిమెంటుకు బస్తా ఇసుక కలపలేదు. వెయ్యికోట్ల సచివాలయమే ఇలా కట్టిస్తే ఇక రెండు లక్షల కోట్ల రాజధానిని ఎలా కట్టిస్తామో అనే కదా మీ సందేహం? అప్పుడు పిడుగులు కూడా నేరుగా భవనాల్లోనే పడే టెక్నాలజీ తెచ్చి చూపిస్తాం. అని సెటైర్లు వేస్తున్నారు సిటిజన్లు...

# తాకట్లలో దాసరి ఆస్తులు?



ప్రసిద్ధ దర్శకుడు, ఇండస్ట్రీ పెద్ద దాసరి నారాయణ రావు మృతి చెందడంతో సినీనిర్మాణ పరిశ్రమలో పెద్దదిక్కును కోల్పోయామని పలువురు ప్రకటించిన విషయం తెలిసిందే.. దాసరి ఇంట్లో పదులకొద్దీ వ్యక్తులు ఆశ్రయం కలిగించేవారని, దీంతో ఖర్చులు తడిసిమోపడయ్యాయని, దాసరికున్న ఈ అలవాటుతో కుంటుంబ సభ్యులు కూడా ఇబ్బందులు పడ్డారని తెలుస్తోంది. ప్రస్తుతం దాసరి ఆస్తులన్నీ ఏదో ఒక చిక్కులోనే వున్నాయని విశ్వసనీయ వర్గాల బోగట్టా.ఆయన వుంటున్న ఇంటిపై కూడా అప్పులోనే వుందని అంటున్నారు . నగరంలో వున్న పలు అపార్ట్ మెంట్‌లు, మరి కొన్ని ఆస్తులు అటాచ్ మెంట్‌ల్లో వున్నాయట. ఇవన్నీ సెట్ కావడానికి కొంచెం టైమ్ పడుతుందని తెలుస్తోంది.

ఆయన కొంత మేరకు ఇండస్ట్రీలోని వివిధ వ్యక్తులకు కొంత మొత్తాలను ఇచ్చారని, వీరిలో ఓ నిర్మాత, మరో ఫైనాన్షియర్ వున్నారని ఫిలింనగర్ వాసులు చెబుతున్నారు. మొదటి సారి ఆసుపత్రికి వెళ్లడానికి ముందే దాసరి తన సన్నిహితుల ద్వారా కొన్ని ఆర్థిక లావాదేవీలు చక్క బెట్టే ప్రయత్నం చేసారట. అవి ఒక కొలిక్కి వచ్చాయట. కానీ కార్యాచరణలోకి మాత్రం రాలేదట. ఇంతలో ఈ ఘోరం జరిగిపోయింది. దాసరి ఇంటిపై కూడా అప్పు వుండడానికి ఆయన భారీ మెయింట్ నెన్స్ ఖర్చే కారణం అని తెలుస్తోంది. నెలకు ముప్పై లక్షల వరకు దాసరి కుటుంబానికి బోలుడు ఖర్చులు వుండేవని కుటుంబ సన్నిహితులు చెబుతున్నారు. రోజంతా అన్ని ఏసిలు రన్ అవుతుండటంతో థియేటర్ మాదిరి కరెంట్ బిల్లు వచ్చేదని తెలిసింది. దాసరి ఇల్లు, ఆఫీసు నిండా జనం, రోజుకు కనీసం పాతికమంది ఉదయం,సాయంత్రం భోజనాలు చేసేవారట. దీంతో రోజూ పదుల సంఖ్యలో పాల ప్యాకెట్లు కొనేవారట.

ఎంత మంది వచ్చినా కాఫీ, టీలు, భోజనం అందించడం అన్నది దాసరికి రివాజు. దీనివల్ల ఆదాయం వున్నా లేకున్నా, నెలకు ముప్పై లక్షల వరకు ఖర్చు వుండేదట. బయటకు ఇచ్చిన మొత్తాలు రాక, చేతిలో సమయానికి మొత్తాలు లేక, ఇంటిపై అప్పుతెచ్చారని ఆయన కుటుంబ అంతరంగికులు చెబుతున్నారు. ఇప్పుడు దాసరి లేకున్నా, ఆయన అభిమాన సన్నిహితులు ఈ వ్యవహారాలన్నీ చక్కదిద్దే పనిలో వున్నారు. కాని చిత్రపరిశ్రమలో ఇలాంటి వారుండటం చాలా అరుదు.. కోటానుకోట్లు కూడబెట్టిన చిత్ర పరిశ్రమలోని బిగ్‌షాట్లు ప్రతిపైసాకు లెక్కలు చూసుకుంటున్న రోజుల్లో దాసరిలాంటి వ్యక్తులు భూతద్దంలో చూసినా కనిపించరు.

# అక్టోబర్ 6న పెళ్లి బాజాలు

ఎప్పుడెప్పుడా నాగచైతన్య -సమంతల పెళ్లని నిరీక్షిస్తున్న అభిమానులకు అక్టోబర్ 6న పెళ్లి చేసుకోబోతున్నామని నాగచైతన్య స్వయంగా ప్రకటించాడు. జియో ఫిలింఫేర్ అవార్డ్ సౌత్ ప్రెస్ మీట్‌లో మాట్లాడిన నాగచైతన్య.. అక్టోబర్ 6 తేదీని అఫీషియల్ గా ప్రకటించాడు.నాగచైతన్య-సమంత కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్న విషయం తెలిసిందే. ఆటోనగర్ సూర్య సినిమా టైమ్ లో వీళ్లిద్దరూ ప్రేమలో పడ్డారు. మనం సినిమా టైమ్‌కి ఇద్దరూ పీకల్లోతు ప్రేమలో ఉన్నారు. అప్పట్లో ఆ విషయం నాగార్జునకు తెలియదట. ప్రేమమ్ సినిమా ప్రమోషన్ టైమ్‌లో తను సమంత ప్రేమించుకుంటున్నట్టునాగచైతన్య ప్రకటించాడు. రారండోయ్ వేడుక చూద్దాం సినిమా ప్రమోషన్‌లో, అక్టోబర్ లో పెళ్లి చేసుకుంటామని తెలిపాడు. తాజాగా పెళ్లి తేదీని ఎనౌన్స్ చేశాడు. సెప్టెంబర్ మొదటి వారానికి ఫ్రీ అయిపోవాలని ఇద్దరూ డిసైడ్ అయ్యారు. ఈలోగా ఒప్పుకున్న సినిమాల్ని వీలైనంత తొందరగా పూర్తిచేయబోతున్నారు. ప్రస్తుతం సమంత చేతిలో రాజుగారి గది-2, మహానటి,రామ్‌చరణ్ సినిమాలున్నాయి. వీటిలో రాజుగారి గది-2 షూట్ కంప్లీట్ అయింది. మిగతా రెండూ షూటింగ్ స్టేజ్ లో ఉన్నాయి. అటు నాగచైతన్య కూడా కృష? మరిముత్తు దర్శకత్వంలో చేస్తున్న సినిమాను వీలైనంత తొందరగా పూర్తిచేయాలనుకుంటున్నాడు.



# టీటీడీ దేవస్థానం చైర్మన్ పదవి కోసం గాలి పట్టు



**తిరుపతి :** తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ పదవికోసం ప్రయత్నిస్తున్న ఆశావహుల లిస్టు పెరుగుతోంది. రాయపాటి సాంబశివరావు ఎప్పటినుంచో ఈపదవిపై ఆశపెట్టుకున్నా కాలం కలసిరాలేదు. ఈసారి బీజేపీ కూడా పట్టుబడుతోందని తెలుస్తోంది.ప్రస్తుతం టీటీడీ చైర్మన్ పదవి కోసం తెలుగుదేశం పార్టీ నేత గాలి ముద్దుక్రిష్టమనాయుడు పట్టుబడు తున్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ పదవి లేని వారికే టీటీడీ చైర్మన్ పదవి ఇస్తానని చంద్రబాబు గతంలోనే ప్రకటించడంతో ఆయన తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

టీటీడీ పదవి ఇస్తే ఇక భవిష్యత్తులో ఎలాంటి పదవులు ఆశించనని, వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ కూడా అడగనని చంద్రబాబును అడుగుతున్నారని సమాచారం. వాస్తవానికి టీటీడీ చైర్మన్ పదవి ఎక్కువగా స్థానికులు, చిత్తూరు జిల్లా వాసులకే దక్కడం ఆనవాయితీగా వస్తోంది. వైఎస్సార్ హయాంలో భూమన కరుణాకర్‌రెడ్డి, డీకే ఆదికేశవుల నాయుడు ఇద్దరూ స్థానికులే టీటీడీ చైర్మన్‌గా పనిచేశారు. అనంతరం కిరణ్‌కుమార్‌రెడ్డి పాలనలో పశ్చిమ గోదావరికి చెందిన కనుమూరి బాపిరాజుకు అవకాశం కల్పించారు. బాబు తిరిగి అధికారంలోకి వచ్చాక తిరుపతి మాజీ ఎమ్మెల్యే చదలవాడ కృష్ణమూర్తిని టీటీడీ చైర్మన్‌గా నియమించారు.

టీటీడీ చైర్మన్ పదవి కోసం కోస్తాంధ్రకు చెందిన బీజేపీ నేతలు కొందరు చంద్రబాబుపై ఒత్తిడి తెస్తున్నారు. ఇలా రోజురోజుకూ పోటీ పెరిగిపోతుండడంచంద్రబాబును ఇబ్బందిలోకి నెడుతోంది.

**భారత స్వాతంత్ర్యోద్యమంలో ముస్లింల పాత్రను వివరిస్తూ 1998 నుంచి పలు పరిశోధనాత్మక చరిత్ర గ్రంథాలను వెలువరిస్తున్న ప్రముఖ చరిత్ర కారుడు సయ్యద్ నశీర్ అహ్మద్. 155 మంది స్వాతంత్ర్య సమర యోధుల చిత్ర పటాలతో ఉన్న ఆల్బమ్ 'చరిత్రార్ధులు' లోని అంశాలను మా పాఠకుల కోసం ధారావాహికంగా అందచేయాలని సంకల్పించాం. ఇందుకు అనుమతించిన సయ్యద్ నశీర్ అహ్మద్ గారికి మా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము.**

# పాతికేళ్ళు దాటని యోధుడు



**బెంగాల్ నవాబ్ సిరాజుద్దౌలా(1733-1757)**

భరతగడ్డ మీద వ్యాపారం చేసుకుని బ్రతుకుదామని వచ్చిన ఆంగ్లేయులు తమ పరిమితులను దాటి, ఆరంభించిన యుక్తులను ఆదిలోనే గ్రహించి వారి దుర్మార్గాన్ని అరికట్టేందుకు ఉపక్రమించి,'భారత స్వాతంత్ర్య సాయుధ సమరేతి హాసంలో అరుణారుణపుటల్ని తెరిచిన' పాతికేళ్ళు దాటని యోధుడు,బెంగాల్ నవాబు సిరాజుద్దౌలా 1733లో జన్మించారు. చిన్నతనంలోనే రాజ్యాధికారం చేపట్టిన ఆయనకు దాయాదుల పోరు అధికమైంది. ఈ పరిస్థితులను గ్రహించిన ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారులు నవాబు అభీష్టానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ ప్రజలను, వర్తక-వ్యాపారులను, రైతులను దోచుకోవటం ఆరంభించారు. ఆ దుశ్చర్యలను అరికట్టేందుకు పూనుకున్న సిరాజుద్దౌలా తొలి దశలో విజయం సాధించినా,శత్రువును కూడా క్షమించే ఆయన ఔదార్యం ఆయనకు మాత్రమే కాక భారతదేశ భవిష్యత్తుకు ప్రమాదకరంగా పరిగణించింది. ఈ వాతావరణంలో సిరాజ్ పెద్దమ్మ ఘసిటీ బేగం,ఆమె దత్తకుమారుడు షౌకత్ జంగ్,ఆయన మద్దతుదారుడు దివాన్ రాజ్ వల్లభ్ కుమారుడు కృష్ణదాసు, సిరాజ్ సర్వసేనాని,బంధువు మీర్‌జాఫర్,ప్రముఖ వ్యాపారులు మానిక్‌చంద్,అమీచంద్, ప్రముఖ బ్యాంకరు జగత్ సేథీలు కలసి నవాబు సిరాజుద్దౌలాకు వ్యతిరేకంగా,ఆంగ్లేయాధికారి రాబర్టు క్లయివుతో చేతులు కలిపి కుట్రపన్నారు. ఈ కుట్రలు-కుయుక్తులు తెలియని సిరాజుద్దౌలా ఆంగ్లేయుల పీచమణచడానికి యాభై వేల సైనికులతో గల భారీ సైనిక దళంతో బయలుదేరి ప్లాసీ అను గ్రామం వద్దకు చేరుకున్నారు. భారతదేశ భవిష్యత్తును నిర్దేశించిన 'ప్లాసీయుద్ధం' 1757 జూన్ 23న ఆరంభమైంది. కంపెనీ సైన్యం మొత్తం 3,200 కాగా వీరిలో ఆంగ్ల సైనికులు 950 మంది మాత్రమే! అయినా సిరాజుద్దౌలా పరాజయాన్ని ఎదుర్కొవలసి వచ్చింది.బెంగాల్ నవాబ్ సిరాజుద్దౌలా ప్రధాన సైన్యాధికారి మీర్‌జాఫర్, ఆయన మరోసేనాని రాయ్ దుర్లభ్‌లు నవాబును ఒంటరిని చేసి తమ కుట్రలో భాగంగా కంపెనీ సైనికులకు అనుకూలంగా వ్యవహరిస్తూ ఆకస్మికంగా ప్లాసీ యుద్ధ భూమిని విడిచిపెట్టారు. ఆ పరిస్థితులల్లో పరాజయం అంచుకు చేరుకున్న నవాబు గత్యంతరం లేక జూన్ 24న యుద్ధ భూమి నుండి రాజధాని ముర్షిదాబాద్ చేరుకున్నారు. అక్కడ కూడా ప్రతికూల ప్రాణాంతక వాతావరణం ఎదుర్కొవడంతో ఆయన అంత:పురం వదిలిపెట్టారు. ఈ లోగా కంపెనీ అధికారి రాబర్ట్ క్లయివ్ చలువతో బెంగాల్ నవాబుగా మీర్జాఫర్ నియమితులయ్యాడు. ఆయన తన కుమారుడు మీరాన్‌ను సైన్యంతో పంపి సిరాజుద్దౌలాను వెంటాడి ఆయనను నిర్భంధించి ముర్షిదాబాద్‌ను తెప్పించాడు. ఆ తరువాత నిండు రాజదర్బారులో కుమారుడుని ప్రేరేపించి 1757 జులై 2న నవాబు సిరాజుద్దౌలా శిరస్సును ఖండించు నేల దొర్లింపచేశాడు. ఈ విధంగా' బ్రిటీషు దుష్టులను కత్తి పట్టి ఎదిరించిన మొనగాడు' గా ఖ్యాతిగాంచిన బెంగాల్ నవాబ్ సిరాజుద్దౌలా బ్రిటీషు వ్యతిరేక పోరాటాల చరిత్ర గ్రంథంలోని ప్రప్రథమ పుటనుపుటను తన సొంతం చేసుకుని ' చరిత్రార్ధులు ' అయ్యారు.



Syed Naseer Ahamed
Phone: 08645 - 272338,
Mobile: 9440241727.
E-mail: naseerahamedsyed@gmail.com

# సచివాలయానికి భద్రత ఏది?

- కనిపించని బాంబు స్కానర్స్, రోడ్డు కిల్లర్స్
- పూర్తి స్థాయిలో రక్షణ కల్పించాలంటే రూ4-5 కోట్ల ఖర్చు

**రా.వా ప్రతినిధి- అమరావతి :** ప్రపంచ నగరాలలోని మేటి నగరాల సరసన అమరావతిని నిలుపుతామంటున్న అధికార యంత్రాంగ నవ్యాంధ్ర తాత్కాలిక సచివాలయానికి భద్రత కల్పించే విషయంలో శ్రద్ధ చూపడం లేదు. సచివాలయం భద్రత కోసం ఎస్‌పీఎఫ్ బలగాలను మాత్రమే నియమించింది. వారికి ఆధునాతన పరికరాలను అందించడం మరి చారు. దీంతో ఎస్‌పీఎఫ్ మ్యానువల్‌గా వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎంత వరకు ఈ తనిఖీలు సఫలీకృతమౌతాయనే విషయంపై పలువురు అధికారులు చర్చించకుంటున్నారు. నిత్యం 500 నుంచి 1000 వాహనాల వరకు సచివాలయానికి వస్తుంటాయి. వీటిలో కొన్నింటిని బయట మాత్రమే పార్కింగ్ స్థలాలలో నిలుపుతున్నారు. మరికొన్ని వెహికల్ పాస్‌లు తీసుకుని సచివాలయంలోకి ప్రవేశిస్తున్నాయి. ఇదే అసలు సమస్య ఎస్‌పీఎఫ్ బలగాలు సచివాలయాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్నా ఏ రోజు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయందోళన చెందుతున్నారు. నూతన టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురాక పోవడమే దీనికి కారణం. వాహనాలను పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలంటే బాంబు స్కానర్స్‌ను ఏర్పాటు చేయాలి. ఆ విధంగా చేస్తే ఆ వాహనం గేటులోకి రాగానే పూర్తి స్థాయిలో స్కాన్ అవుతుంది. దీనిని సంబంధిత అధికారులు కంప్యూటర్‌లో పరిశీలించి వాహనాన్ని లోపలికి వెళ్ళడానికి అనుమతిస్తారు. ప్రస్తుతం మ్యానువల్‌గా తనిఖీ నిర్వహిస్తున్నారు. అగంతకులు ఎవరైనా దుశ్చర్యకు పాల్పడితే అడ్డుకోవడానికి ఎటువంటి పరికరాలు లేవు. సచివాలయం ఎంట్రన్స్ నుంచి వాహనం వంద స్పీడుతో వస్తే ఆపటానికి గేటు వద్ద ఏమీ లేవు. అదే రోడ్కు కిల్లర్స్‌ను గేటు ముందు ఏర్పాటు చేస్తే రక్షణ బలగాలు వీటిని ఉపయోగించి నియంత్రించే అవకాశం ఉంటుంది. తాత్కాలిక సచివాలయం ప్రారంభ సమయంలో భద్రత కోసం రూ. 2 కోట్ల నుంచ 3 కోట్లు ఖర్చు చేసి నూతన టెక్నాలజీ ఉపయోగిస్తామని అధికారులు చెప్పినా ఆచరణలో మాత్రం కనిపించలేదు. ఇప్పుడు అదికాస్తా రూ. 4 నుంచి 5 కట్లకు పెరిగింది. తాత్కాలిక సచివాలయానికి వచ్చే వీఐపీలు, మంత్రులు, వీవీఐపీల సంఖ్య రోజు రోజుకు పెరుగుతూనే ఉంది. దీనికి తోడు ఎస్‌పీఎఫ్ బలగాలకు సరైనా వసతులు కల్పించడంలో సీఆర్‌డీఏ అధికారులు విఫలమయ్యారు. ఇప్పటికైనా అధికారులు భద్రత, నిఘాలకు ఆధునిక టెక్నాలజీని సమకూర్చాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## త్వరలో ఎలక్ట్రానిక్ హెల్త్ కార్డులు

**(మొదటిపేజీ తరువాయి)**

దాచుకోవచ్చు. ఇది ఆంధ్రప్రదేశ్‌లో చేయటం ద్వారా ఆధునిక వైద్యం అందించటంతో అభివృద్ధి చెందిన దేశాలలో మనం వైద్యవ్యవస్థను ఒక అడుగు ముందుకు వెళ్లినట్టే. ఆరోగ్య కార్డులను , డిజిటల్ హెల్త్‌లాకర్ ద్వారా నియంత్రించవచ్చు. ఈ కార్డులను ఎన్‌టీఆర్ వైద్య సేవ, ఆరోగ్య రక్ష, ప్రభుత్వ ఆరోగ్య శాఖలల్లో వాడవచ్చు. వచ్చే అక్టోబరు నాటికి ఎలక్ట్రానికి హెల్త్ రికార్డు ప్రాజెక్టును ప్రారంభిం చడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రం లోని ప్రజలందరికీ వైద్య సేవలు విస్తరించే ఆలోచనతో ప్రభుత్వ సంస్థ సి-డార్ ఈ ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు కంప్యూటర్ ప్రాజెక్టును అభివృద్ధి చేసింది. జూలై చివరకు ఈ ప్రాజెక్టును పరీక్షించాలని ప్రయ త్నిస్తోంది. దీనికి అవసరమైన కం ప్యూటర్లు, సదుపాయాలు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలలో ఇప్పటికే ఉన్నాయి. కాబట్టి అదనపు సదుపాయాలు అవసరంలేదు. న్యూఢిల్లీకి చెందిన జార్జియా సంస్థ దీనికి సంబంధించిన వివరాలను ఇవ్వనుంది. సెంటర్ ఇంక్ ఈ ప్రాజెక్టుకు సమన్వయకారిగా సహాయం అందించనుంది.

## 14 నుంచి టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు

**రా.వా ప్రతినిధి అమరావతి :** రాష్ట్రంలో పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 14 నుంచి ప్రారంభం కానున్నట్లు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ వీఎస్ భార్గవ ఓ ప్రకటన లో తెలిపారు. విద్యార్థులకు హాల్‌టికెట్లు పంపిచామని, అలాగేwww.bseap.org వెబ్‌సైట్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకుని వాటిపై హెడ్మాస్టర్ల సంతకాలతో పరీక్షలకు హాజరుకావచ్చున్నారు.

# మన కోసం

| | | | | |
|---|---|---|---|---|
| | శ్రీ విజయలక్ష్మీ జనరల్ స్టోర్స్ | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |
| రెస్టారెంట్స్ | గోదావరి రుచులు | తుళ్ళూరు | యన్.రామరాజు | 9703908055 |
| | బిర్యానిస్ | విజయవాడ | బిర్యానిస్ | 7032202222 |
| | స్వాగత్ మెస్(వెజ్) | మల్కాపురం | చిగురుపాటి | 90329 58580 |
| | ఎస్.ఆర్.కె. గ్రాండ్ | మందడం | శ్రీనివాస్ | 9553023388 |
| షాప్స్ | రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| | వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| | బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| | కె.జి .ఎన్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుబాని | 97040 74820, |
| | వైభవ్ డ్రస్సెస్ | తుళ్ళూరు | ఎస్‌వి. పున్నారావు | 9848407935 |
| | చైతన్య గోదావరి బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| | ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాలఖాజ | 9441275466 |
| | అంజుమన్ టెంట్ హౌస్ | రాయపూడి | పఠాన్ బాషా ఖాన్ | 9502085516 |
| ట్రేడర్స్ | సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| | శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 908073516 |

## సబ్ కలెక్టరుగా హరీష్

**రా.వా.ప్రతినిధి- విజయవాడ :** విజయవాడ సబ్ కలెక్టరుగా హరీష్‌ను ప్రభుత్వం నియమించింది ఇప్పటివరకూ హరీష్ రాష్ట్ర భూపరిపాలన శాఖ కార్యలయం (సీసీఎల్‌ఏ) లో జాయింట్ సెక్రటరీగా కానసాగుతున్నారు. ఈయన సోమవారం బాధ్యతలు స్వీకరిస్తారని అధికారులు వెల్లడించారు. ఇన్‌చార్జి సబ్‌కలెక్టరుగా కొనసాగుతున్న గుడివాడ ఆర్డీఓ చక్రపాణి తిరిగి మాతృస్థానానికి వెళ్లనున్నారు.

## డీఎంహెచ్‌ఓగా డాక్టర్ టీవీఎస్‌ఎన్ శాస్త్రీ

**రా.వా ప్రతినిధి- విజయవాడ :** జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి (డీఎంహెచ్‌వో)గా డాక్టర్ టీవీఎస్‌ఎన్ శాస్త్రి పదవీ బాధ్యతలు స్వీకరించారు ఇప్పటివరకూ జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిగా పనిచేసిన డాక్టర్ కామేశ్వర ప్రసాద్‌ను శ్రీకాకుళానికి బదిలీ చేశారు దీంతో జిల్లా అదనపు వైద్యారోగ్యశాఖాధికారిగా పనిచేస్తున్న శాస్త్రిని డీఎంహెచ్‌ఓగా నియమించారు. డాక్టర్ శాస్త్రని వైద్యులు సిబ్బంది. కలిసి పుష్పగుచ్ఛంతో అభినందించారు.

## జీఎస్‌టీ మినహాయింపులు

**న్యూఢిల్లీ :** జులై 1 నుంచి ప్రతిష్టాత్మక వస్తు, (జీఎస్టీ) అమలులోకి రానున్న నేపథ్యంలో జీఎస్టీ పరిధిలలోలేని వస్తువుల జాబితాను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. ఆహార పదార్థాలు, పిండి, పప్పు దినుసులు, తృణధాన్యాలు, గోధుమలు, మైదా, శెనగపిండి, పాలు, కూరగాయలు, తాజా పండ్లు, ఉడికించిన బియ్యం, సాధారణ ఉప్పు, పశువుల దాణా,సేంద్రీయ ఆహార పదర్థాలు, ముడి, సిల్కు, ముడి ఉన్ని, జనపనార వస్తువులు, చేతివృత్తుల ద్వారా తయారవుతున్న వ్యవసాయ సామగ్రికి పన్ను మినహాయింపు ఉన్నట్టు మంత్రిత్వశాఖ తెలిపింది. బ్రాండెడ్ ఆహార పదార్థాలకు 5 శాతం మాత్రమే పన్ను విధిస్తున్నట్టు పేర్కొంది. జీఎస్టీ అమలుతో ప్రస్తుతం కంటే 4 నుంచి 5 శాతం ధరలు తగ్గుతాయని అంచనా.

## రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీగా రవీంద్రనాథ్

**రా.వా ప్రతినిధి- అమరావతి :**స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ అనంతపురం డీఐజీగా ఎ.రవీంద్రనాథ్ నియమితులయ్యారు. పక్షం రోజుల కిందటే ఆయన భూగర్భ గనుల శాఖ మంత్రి వద్ద డిప్యూటేషన్‌పై ప్రైవేటు కార్యదర్శిగా చేరారు. అయితే పరిపాలనావసరాల దృష్ట్యా డిప్యూటేషన్‌ను రద్దు చేస్తూ రవీంద్రనాథ్‌ను అనంతపురం డీఐజీగా నియమించినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



# పిల్లలకు బైకులిస్తే తండ్రులు జైలుకే..

**మద్యం తాగి నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం... లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం... హైస్కూల్ పిల్లలు సైతం బైక్‌లతో రహదారులపై దూసుకుపోవడం.... ఆపై ప్రమాదాలకు గురి కావడం... ఇలా ట్రాఫిక్ నిబంధనలు,భద్రతా చర్యలు ఉల్లంఘించిన వారిపై ఇక నుంచి రవాణా శాఖ కొరడా ఝుళిపించనుంది. మోటారు వాహనాల చట్టంలో కఠినతరమైన నిబంధనలు అమలు చేస్తోంది. మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులకు జైలు శిక్ష తప్పదు.**

- రవాణ శాఖ కొత్త నిబంధనలు
- మైనర్లకు వాహనాలిస్తే పెద్దలకు శిక్ష
- పట్టుబడితే జైలు శిక్షలేదా జరిమానా

**రా.వా. ప్రతినిధి :**

రోజురోజుకూ పెరుగుతున్న రహదారి ప్రమాదాలను నివారించే లక్ష్యంలో భాగంగా రవాణా శాఖ కొత్తనిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం వాహనదారులకు రాష్ట్ర వ్యాప్తంగా రహదారి భద్రతకు తీసుకోవలసని చర్యలపై అవగాహన కల్పించారు. ఏటా లక్షలాది మంది రహదారి ప్రమాదాలకు గురవుతున్నారని, ఈ నష్టాన్ని తగ్గించాలంటే ప్రధానంగా మోటాలరు వాహన చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలుపరచాలని నిర్ణయించారు. ఈని కోసం పాత నిబంధనలకు బూజు దులిపారు. రాష్ట్ర డి.జి.పి. సాంబశివరావు ఆదేశాల మేరకు చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని రవాణ శాఖకు ఆదేశాలందాయి. ఇప్పటికే విజయవాడ, ఏలూరు వంటి నగరాల్లో లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి, వాహన యజమానులకు మూడు రోజుల జైలు శిక్షను అమలు చేస్తున్నారు. జిల్లాలో మిగిలిన ప్రాంతాల్లో కూడా ఈ విధంగా జైలు శిక్షను అమలు చేయనున్నారు.

**మైనర్లు బైక్ నడుపుతూ దొరికితే**

లైసెన్స్ అర్హత లేని మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురైన సందర్భాల్లో ఎవరైనా మృతి చెందితే, మైనర్తు తల్లిదండ్రులకు మూడేళ్ళ జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. పిల్లలు తప్పు చేస్తే వారి తల్లిదండ్రులను బాధ్యులను చేసి, వారి వాహన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని చట్టంలో స్పష్టంగా పేర్కొని ఉంది. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టబడితే వారి తల్లిదండ్రులకు లేదా వాహన యజమానులకు భారీ జరిమానా లేదా జైలు శిక్షను అమలు చేయనున్నారు. కొన్ని సందర్భాల్లో రెండింటిని అమలు చేసే అవకాశం కూడా ఉంది. గతంలో ఈ విధంగా పట్టుబడితే మైనర్లను, తల్లిదండ్రులను మందలించి వదిలి వేసేవారు.

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**

ఎవరైనా సరే మోటారు బైక్ నుండి లారీ వరకు లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతూ పట్టబడితే వారిని కోర్టు ఎఉట ప్రవేశపెడతారు. మోటారు వాహన చట్టం 181, 182 సెక్షన్ ప్రకారం నడిపిన వారికి, వాహన యజమానికి జరిమానా లేదా జైలు శిక్షను విధించే అవకాశం ఉంది. ప్రమాదాలకు కారకులైతే కఠినమైన చర్యలు తప్పవని రవాణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. వాహనాన్ని సీజ్ చేసి డ్రైవర్‌ను, యజమానిని న్యాయమూర్తి ఎదుట హాజరుపరుస్తారు. మోటారు వామన చట్టం 180,181 సెక్షన్ ప్రకారం జరిమానా లేఆ మూడు నెలల జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉంది.

**భారీగా జరిమానాలు**

నిబంధనలు అతిక్రమించి లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడుపుతూ దొరికితే డ్రైవర్‌కు రూ.వెయ్యి, యజమానికి రూ.500 ఆ పైబడి జరిమానా విధించనున్నారు.

**అర్హులందరూ లైసెన్స్ కలిగి ఉండాలి: ఆర్టీఓ**

తల్లిదండ్రలు మైనర్లయిన పిల్లలకు వాహనాలను ఇవ్వవద్దు. వాహనాలను నడుపుతూ దొరికితే పిల్లల తల్లి దండ్రులకు జైలు శిక్ష తప్పదు. మోటారు వాహనాల చట్టం ప్రకారం అర్హులైన వారందరూ లైసెన్స్‌లు కలిగి ఉండాలి. కావాల్సిన వారు స్థానిక ఆర్‌టీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుని పొందవచ్చు. చట్ట నిబంధనలు కఠినతరంగా మారి నందున వాహనదారులు ఈ విషయాన్ని తెలుసుకోవాలి.

# ప్రమాదంలో ప్రాథమిక విద్య

**రా.వా ప్రతినిధి- అమరావతి :** రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలో క్రమబద్ధీకరించే పేరుతో గత సంవత్సరం నాలుగు వేల స్కూళ్లను మూసివేశారు. ఈ సంవత్సరం కూడా మరికొన్ని వేల స్కూళ్లకు ఇదే గతి పట్టే అవకాశం కనిపిస్తోంది. కొన్ని స్కూళ్లను మూసివేయడం, మరికొన్ని వాటిని దగ్గర స్కూళ్లతో కలిపివేయడం వంటి చర్యలను ప్రభుత్వం చేపట్టనుంది. ప్రాథమిక విద్యా పాఠశాలలను మూసివేయడం వల్ల అప్పర్ ప్రైమరీ స్కూళ్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. పేదరికం, తదితర పలు కారణాల మూలంగా చదువు మధ్యలోనే ఆపి వేస్తున్న పిల్లలను గురించి ప్రభుత్వం ఆలోచించడం లేదు. తగినంతమంది విద్యార్థులు లేరన్న సాకుతో వేలాది స్కూళ్లను మూసివేయడానికి మాత్రం సిద్ధ పడుతోంది. పదిమంది పిల్లలకు లోపు ఉన్న స్కూళ్లను మూసివేసి సమీపంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు ఆ విద్యార్థులను వెళ్లి చదువుకోమని చెబుతున్నారు. నివసించే



గ్రామంలో ఉన్న స్కూలుకే వెళ్లడానికి అనేక ఆటంకాలు ఉన్న పిల్లలు ఐదారు లేదా పది కి.మీల దూరం ఉన్న స్కూళ్లకు వెళ్లి చదువుకోవడం సాధ్యమవుతుందా? అప్పర్ ప్రైమరీ స్కూళ్లను ప్రాథమిక స్కూళ్లుగా హైస్కూళ్లుగా మార్చడానికి ప్రభుత్వం ప్రణాళిక, వేస్తోంది. అప్పర్ ప్రైమరీ స్కూలులో ఆరు, ఏడు తరగతులలో 30 మంది కంటే తక్కువ మంది విద్యార్థులు

- ఇప్పటికే నాలుగు వేల స్కూళ్ల మూసివేత
- మళ్లీ వేల స్కూళ్లకు ఎసరు

ఉన్నట్లయితే వాటిని ప్రాథమిక స్కూళ్లకు మార్పు చేస్తారు. అలాగే 50 మందికి పైగా విద్యార్థులు ఉన్నట్లయితే హైస్కూలుగా మార్పు చేస్తారు. గుంటూరు జిల్లాలో 89 ప్రాథమిక, 185 అప్పర్ ప్రైమరీ స్కూళ్లు, జిల్లా పరిషత్ స్కూళు ప్రభుత్వ వేటుకు గరయ్యే ప్రమాదం కనిపిస్తోంది. అలాగే తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 2,665 ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, హైస్కూళ్లు ఉన్నాయి. జిల్లాలో జనసాంద్రత ఎక్కువ కనుక బహుశా 16 స్కూళ్లు మాత్రమే మూసివేసే అవకాశాలున్నాయి. స్కూళ్లలో విద్యార్థులు తక్కువగా ఉన్నప్పటికీ 3 కి.మీల దూరం కంటే ఎక్కువ దూరం ఉన్న స్కూలుకు విద్యార్థులను పంపకుండా ఆ స్కూలును కొనసాగిస్తారు.

# జూలై 2 నుంచి గుంటూరులో రైతు సమ్మేళనం

**ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్**

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జూలై 2,3,4 తేదీలలో గుంటూరులో రాష్ట్ర రైతు సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి ప్రసాద్ తెలిపారు. గుంటూరు మల్లయ్య లింగం భవన్‌లోని వీఎస్‌కే హాలులో రైతు సమ్మేళనం జయప్రధానికి సంబంధించి ఆహ్వాన సంఘాన్ని ఈ కార్యక్రమానికి ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ముసునూరు రమేష్ బాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి కేవీవీ ప్రసాద్ మాట్లాడుతై రైతు సంఘం జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొనే సమ్మేళనంలో రైతాంగ సమస్య పై చర్చించడంతో పాటు పోరాట కార్యక్రమాలు రూపొందిస్తామని చెప్పారు. 46 శాతం మంది అప్పులలో కూరుకుపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో బీజేపీ పాలిత ప్రాంతాల్లో రైతులు ఆందోళనలు చేపట్టారన్నారు. మధ్యప్రదేశ్‌లో ఆందోళన చేస్తున్న రైతులపై కాల్పులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో రైతాంగం చేస్తున్న ఆందోళనకు ఆంధ్రప్రదేశ్ రైతులు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా ఈ నెల 12న మధ్య ప్రదేశ్‌లో రైతులపై కాల్పులకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చాంమని చెప్పారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కోరూతూ అక్టోబర్ నెలఖారులో ఐదురోజులపాటు పార్లమెంటు ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రముఖ రైతు నాయకులు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముపాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశ ఆర్థిక ప్రగతికి పునాది అయిన వ్యవసాయరంగాన్ని సమగ్రంగా అభివృద్ధి పరచడంలో పాలకులు వైఫల్యం చెందుతున్నారని, దీని ఫలితంగా అన్నదాల అప్పుల ఊబిలోకి నెట్టబడి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేధన వ్యక్తంచేశ్వారు. సమగ్ర వ్యవసాయ విధానం కోసం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వలను నిలదీసే సత్తానం రైతాంగంలో కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 90 శాతం పైగా రైతులు నిరాశానిస్పృహలకు గురై పాలకుల నుంచి భరోసా కరవై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరిశేటి గురవయ్య, సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెలుగూరి రాధాకృష్ణమూర్తి, రైతు సంఘం జిల్లా నాయకులు యార్లగడ్డ వెంకటేశ్వర రావు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

**ఆహ్వాన సంఘం ఎన్నిక :** రాష్ట్ర రైతు సమ్మేళనానికి సంబంధించి ఆహ్వాన సంఘాన్ని మల్లయ్య లింగంభవన్‌లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. సంఘం గౌరవాధ్యక్షులుగా ముపాళ్ళ నాగేశ్వరరావు, అధ్యక్షులుగా జంగాల అజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ముసునూరు రమేష్‌బాబు, కోశాధికారిగా నరిశేటి గురవయ్య, ఐదుగురు ఉపాధ్యక్షులు, ఐదుగురు కార్యదర్శులతో పాటు 50 మందిలో కూడిన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

## గుంటూరు జిల్లా అధికారుల పోన్ నంబర్లు

| | |
|---|---|
| గుంటూరు జిల్లా కలెక్టర్ | – 0863-2234200,2234458 |
| అర్బన్ ఎస్పీ | 0863-2233222,9491067800 |
| రూరల్ ఎస్పీ | 0863-2234828,9440796200 |
| రేంజ్ ఐజీ | 0863-2260151,9440627241 |
| గ్రామీణ ఏఎస్పీ | 94407 96184 |
| గురజాల డీఎస్పీ | 94407 96210 |
| సత్తెనపల్లి డీఎస్పీ | 94407 96208 |
| రూరల్ ఏఆర్ డీఎస్పీ | 94906 19882 |
| గుంటూరు తూర్పు డీఎస్పీ | 94910 67804 |
| గుంటూరు అర్బన్ ట్రాఫిక్ | 94910 67807 |
| అర్బన్‌ఏఆర్‌డీఎస్పీ | 94910 67820 |
| అర్బన్‌ఎస్‌బీ డీఎస్పీ | 94407 96298 |
| పి.ఆర్.ఇంజనీరింగ్ ఎస్.ఇ. | 94400 95293 |
| ఆర్.డబ్ల్యూ.ఎస్.ఎస్.ఇ. | 99590 20037 |
| జిల్లా పంచాయతీ అధికారి | 98856 65588 |
| రెవెన్యూ విభాగం జిల్లా కలెక్టరు | 98499 04002 |
| సంయుక్త కలెక్టరు | 98499 04003 |
| డి.ఆర్.ఒ. | 98499 04004 |
| జె.డి.ఎ. | 94408 16736 |
| పశుసంవర్ధకశాఖ జె.డి. | 94408 10748 |
| ఆర్టీసీ. ఆర్.ఎం. | 99592 25412 |
| జిల్లా పర్యాటక అధికారి | 94408 16086 |
| ఎ.పి.సీడ్స్ జిల్లా మేనేజరు | 98499 08746 |
| లీడ్ బ్యాంకు మేనేజరు | 94409 08895 |
| జి.డి.సి.సి. బ్యాంకు సీఈఓ | 98483 89628 |
| వాణిజ్య పన్నుల శాఖ డీసీ -1 | 0863-2350966 |
| డీసీ-2 | 0863-2223347 |
| సెంట్రల్‌ఎక్సైజ్ | 0863-2234713 |
| ఇన్‌కంట్యాక్స్ సీటీఐ | 0863-2351150 |
| డీసీఓ | 98487 81610 |
| సి.సి .ఐ డిప్యూటీ జి.ఎం | 94901 21940 |
| డీఆర్‌డీఏ పీడీ | 9849913929 |
| డ్వామా పీడీ | 98499 03742 |
| సాంఘిక సంక్షేమశాఖ జె.డి. | 90000 09332 |
| డి.బి.సి డబ్ల్యూ.ఒ | 98499 04486 |
| మెప్మా పీడీ | 99896 66695 |
| బీసీ కార్పొరేషన్ ఇ.డి | 98499 06010 |
| డి.టి. డబ్ల్యూ.ఓ | 94909 57018 |
| ఎస్సీ కార్పొరేషన్ ఇ.డి | 98499 05967 |
| డి.ఎం.డబ్ల్యూ.ఓ | 99499 72462 |
| డి.ఎస్.డి.ఒ | 98663 17314 |
| జిల్లా ట్రెజరీ డి.డి | 9848778487 |
| ఉన్నత విద్య ఆర్.జె.డి | 98485 31063 |
| పాఠశాల విద్య ఆర్.జె.డి. | 98499 09151 |
| ఇంటర్ విద్య ఆర్.జె.డి | 94408 16120 |
| వయోజన విద్య డి.డి | 9440538921 |
| డి.ఇ.జ. | 98499 09107 |
| వృత్తివిద్య అధికారి | 94408 16006 |
| ట్రాన్స్‌కో ఎస్.ఇ. | 94408 11747 |
| దేవాదాయశాఖ డి సి. | 94410 00647 |
| ఎక్సైజ్ డి.సి. | 94409 02235 |
| ఫ్యాక్టరీస్ డిప్యూటీ సి.ఐ | 9848318295 |
| కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ | 9440810050 |
| ఎఫ్.సి.ఐ.ఏరియా మేనేజరు | 0863-2355797 |
| మత్స్యశాఖ డి.డి. | 94408 14735 |
| జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి | 99499 91062 |
| భూగర్భజలశాఖ డి.డి. | 93931 48049 |
| గృహనిర్మాణశాఖ పి.డి | 97014 51092 |
| ఉద్యానవనశాఖ ఎ.డి. | 94904 90311 |
| పరిశ్రమల కేంద్రం జి.ఎం. | 96409 09823 |
| సాగునీటి పారుదలశాఖ ఎస్.ఇ. | 94408 14947 |
| జిల్లా జడ్జి | 94406 21487 |
| వైద్యారోగ్య శాఖ ఆర్.డి. | 98499 02245 |
| డి.ఎం.హెచ్.ఒ | 98499 02337 |
| రాజీవ్ ఆరోగ్యశ్రీ సమన్వయకర్త | 94907 96917 |
| మైనింగ్‌శాఖ డి.డి. | 94408 17878 |
| మైనింగ్‌ఎ.డి. | 94408 17777 |
| గుంటూరు మునిసిపల్ కమిషనరు | 98499 08366 |
| నెడ్‌క్యాప్ జి.ఎం. | 90005 50973 |
| ప్రజారోగ్యశాఖ ఎస్.ఇ. | 98499 05736 |
| సీపీఓ | 98499 01487 |
| డీపీఆర్‌ఓ | 99493 51609 |
| కాలుష్య నియంత్రణ బోర్డు ఆర్.ఒ | 98667 76738 |
| పులిచింతల ప్రాజెక్టు ప్రత్యేక కలెక్టరు | 90110 87775 |
| స్టాంప్స్,రిజిస్ట్రేషన్ డి.ఐ.జి. | 94901 53835 |

# తిలాపాపం తలా పిడికెడు



రాష్ట్ర విభజన కాంగ్రెస్ దుశ్చర్యని ఆసమాన, అక్రమ ప్రక్రియతో ఆంధ్రప్రజలు తీవ్రంగా నష్టపోయారని గగ్గోలు పెడుతున్న తెలుగుదేశంపార్టీ ఆరోపణలతో మూడున్నరేళ్లు వెనక్కు వెళ్లాల్సి వస్తోంది.

బీజేపీ కాకినాడసభలో బీజేపీ తాము చిన్న రాష్ట్రాలకు అనుకూలమని, వాజ్‌పేయి ప్రభుత్వం ఉత్తరాఖండ్, చత్తీస్‌ఘడ్, ఉత్తరాంచల్‌లాంటి చిన్నరాష్ట్రాలను ఇచ్చిందని రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే తెలంగాణను ప్రకటిస్తామని 2012లోనే ఆపార్టీ తన కార్యాచరణను రూపొందించింది. ప్రాంతీయ పార్టీలైన తెలుగుదేశం, వైసీపీలు తెలంగాణరాష్ట్ర ఏర్పాటు కేంద్రం చేతిలో ఉందని, మేం వ్యతిరేకులం కాదని అనేక మార్లు ప్రకటించాయి. ఈ రెండు పార్టీలు హైదరాబాదునే కేంద్రంగా చేసుకొని కార్యకలాపాలు చేపట్టడం, వారి అత్యాధునిక నివాసగృహాలు ఉండటాన్ని తెలంగాణ రాష్ట్రీయ సమితి బాగా క్యాష్ చేసుకుంది. ఆయా పార్టీ అధినేతలతో తెలంగాణా ఆవిర్భానికి మాకెటువంటి అభ్యంతరం లేదని లేఖలు రాసేలా ఒత్తిడి తెచ్చింది. తాము లేఖలు రాయకుంటే తమనివాసాలపై టీఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేస్తారనే భయంతో టీఆర్ఎస్‌కు అనుకూలంగా లేఖలు ఇచ్చాయి. రాష్ట్ర విభజనకు కమ్యూనిస్టు పార్టీ సీపీఐ కూడా మద్దతు నిచ్చింది. ఒకప్పుడు విశాలాంధ్ర తమ ధ్యేయమని నినదించిన ఆపార్టీ రాష్ట్రం విడిపోవడంలో తన వంతుకృషి చేసింది.

మొదటి నుంచి సమైక్యాంధ్ర తన ధ్యేయమని చెప్పిన ముస్లిం పార్టీ ఎంఐఎం కూడా తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతుండటంతో తన సిద్ధాంతాల నుంచి వెనకడుగు వేసి తెలంగాణకు అనుకూలంగా స్పందించింది. ఈ ఎపిసోడ్ అంతటిలో ప్రేక్షకపాత్ర వహించింది సీపీఎం ఒక్కటే..

ఇదిలా ఉండగా, తెలంగాణ రాష్ట్రం ఇస్తే తమపార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తామని, దళితుడిని ముఖ్యమంత్రి చేస్తామని టీఆర్ఎస్ బొంకింది. రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలంటే తెలంగాణ రాష్ట్రం ఇవ్వాల్సిందేనని, తెలంగాణ కాంగ్రెస్ నాయకులు సోనియాను సతాయించారు. అధికారంకోసం రాష్ట్రాన్ని విభజించడానికి వెనుకాడని సోనియా పార్లమెంటు తలుపులు వేసి, ప్రసారమాధ్యమాలను నిలిపివేసి అన్యాయంగా విభజన జరిపారు. అయితే ఆమె కలలు ఏవీ ఫలించలేదు.. కోస్తాంధ్రలో కాంగ్రెస్ తరుపున నిలబడే అభ్యర్థులు కరువయ్యారు... వైఎస్ హయాంలో 33 మంది ఎంపీలను ఇచ్చిన కాంగ్రెస్‌ను ప్రజలు అత్యంత దారుణంగా తిరస్కరించి, శాసనసభలోగాని, లోక్‌సభలోకాని ఒక్క సభ్యుడిని పంపకుండా కక్ష తీర్చుకున్నారు.

కాంగ్రెస్ తల్లిని చంపి బిడ్డను బయటకు తీసుకువచ్చిందని, ఆంధ్రరాష్ట్రం చాలా నష్టపోయిందంటూ పదేళ్లపాటు ప్రత్యేక హోదా కల్పిస్తామని తిరుపతి సభలో తెలిపిన ప్రధాని మోడీ ఇప్పుడు మాట దాటేశారు. చెంబుడునీళ్లు, గుప్పెడు మట్టితో కాంగ్రెస్‌కన్నా అన్యాయం చేశారు. అప్పటి యూపీఏ ప్రధాని మన్మోహన్ సింగ్ ఐదేళ్లపాటు ప్రత్యేక హోదా కల్పిస్తామని చెప్పిన విషయం ఆంధ్రా ప్రజలంతా టీవీలకు అతుక్కుపోయి మరీ చూశారు. కోస్తాంధ్రకు తీరని అన్యాయం జరిగింది దీనికోసం ప్రత్యేక హోదా అవసరమని ఎగువసభలో తేల్చి చెప్పిన వెంకయ్యనాయుడు, అరుణ్‌జైట్లీ వాదనలను ప్రజలు స్వాగతించి, బీజేపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక అనేక సత్కారాలు చేశారు. అయితే వెంకయ్యనాయుడు నాలుక మడతపడింది.. ఇప్పుడు ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయంగా పేర్కోవడంతో ఇంత దగాకోరు రాజకీయాలు ఉంటాయా అని ప్రజలు వ్యధ చెందుతున్నారు.

వైసీపీ అధినేత జగన్ చర్లపల్లి జైలునుంచే రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా నిరాహారదీక్ష చేస్తే, తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబునాయుడు రెండుకళ్ల సిద్ధాంతంతో ఢిల్లీలో నిరాహార దీక్ష చేశారు. అయినా ఫలితం శూన్యం...పురుషుల్లో పుణ్యపురుషులు వేరయా అన్నట్లు, రాజకీయ నాయకుల్లో చంద్రబాబు రాజకీయాలు వేరుగా, వింతగా ఉంటాయి. తానిచ్చిన లేఖతోనే తెలంగాణ వచ్చిందని, ఆరాష్ట్రంలో చెబుతారు... అన్యాయంగా విభజన చేశారని ఆంధ్రాలో చెబుతారు.. అదేమంటే రెండు కళ్లసిద్ధాంతమంటారు. ఈ సిద్ధాంతంతోనే జాతీయ ఆంగ్ల ఛానల్స్‌ను కూడా తికమక పెట్టారు. చంద్రబాబు ధాటికి తట్టుకోలేక టైమ్స్‌నౌ సీఈఓ ఆర్నాబ్ గోస్వామి అర్ధగంట మాట్లాడాను మీరేమి చెబుతున్నారో అర్థం కావడంలేదని బుర్రగోక్కోవలసి వచ్చింది. ఏదిఏమైనా రాష్ట్ర ప్రజలను ఇబ్బంది పెట్టడంలో అధికార, ప్రతిపక్షాలు దొందూదొందే.. ఆపార్టీ అధినేతలు మోడీ కరుణాకటాక్షాల కోసం వీక్షించేవారే కాని, ప్రజల సమస్యలు తీర్చేందుకు మాత్రం కాదు.. తెలుగు ప్రజలు మరోసారి దగాపడ్డారు...

ఇంతకీ తెలంగాణ ఉద్యమం రావడానికి రాష్ట్రం విభజనకుదారితీసిన పరిస్థితులు ఏమంటే 2004 వరకు ముఖ్యమంత్రిగా పదవిలో ఉన్న చంద్రబాబునాయుడు కేసీఆర్‌కు మంత్రి పదవి నివ్వకపోవడమే... – బోస్

# ఆకలితో మూగజీవాల విలవిల

- జూల్లో బీఫ్ సమస్య
- అధికారులకు అవస్థలు



**బెంగుళూరు :** పశువులను విక్రయించరాదంటూ కేంద్రం విడుదల చేసిన జీవోతో దేశవ్యాప్తంగా బీఫ్ సమస్య ఏర్పడింది. జంతుప్రదర్శనశాలలోని మాంసాహార జంతువులన్నీ బీఫ్‌కు అలవాటు పడటంతో చికెన్, మటన్‌లను అంతగా ఇష్టపడవు. దీంతో మాంసాహార జంతువుకు ఆహార సమస్య నెలకొంది.దేశంలోనే అత్యధిక మాంసాహార జంతువులు కలిగిన బెంగుళూరులోని బన్నేరుఘట్ట బయోలాజికల్ పార్కు(బీబీపీ)పై పశు వధపై కేంద్రం విధించిన నిషేదం ప్రభావం పడింది. వెయ్యికిపైగా మాంసాహార జంతువుల కోసం ప్రతి రోజూ 900 కిలోల వరకు పశు మాంసం అవసరం. ఇప్పుడు బీఫ్‌పై నిషేధంతో ప్రత్యామ్నాయం వైపు చూడాల్సిన పరిస్థితి వచ్చింది. వాటి ప్రధాన ఆహారానికి ప్రత్యామ్నాయంగా గొర్రె మాంసం ఉన్నప్పటికీ అది భారీ వ్యయ భారమవుతుంది. ఇక కోడి మాంసం కారణంగా జంతువులకు బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్‌లు సోకే ప్రమాదం ఉంది. ఈ విషయంలో మద్రాస్ హైకోర్టు తాత్కాలిక స్టే ఇవ్వడంతో కొంత ఉపశమనం కలిగినప్పటికీ, మాంసాహార జంతువులకు బీఫ్ వలే ప్రోటీన్లు కలిగిన ప్రత్యామ్నాయ ఆహారం సరఫరా కోసం బీబీపీ అధికారులు నానాతంటాలు పడుతున్నారు. ఇదిలా ఉండగా నిషేదం అమల్లోకి వచ్చినట్లయితే ఆహారం మార్పు విషయమై చర్చించేందుకు రాష్ట్రంలోని అన్ని జంతు ప్రదర్శన శాలల డైరెక్టర్లతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని జూ అథారిటీ ఆఫ్ కర్ణాటక(జాక్)ను బీబీపీ అధికారులు అభ్యర్థించారు. జూల్లో పశు వైద్యుడుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మంజునాథ్ మాట్లాడుతూ 'బలహీనమైన పులులు, సింహాలు, ఇతర మాంసాహార జంతువులకు గొడ్డు మాంసం పొందుతామన్నారు. పశువైద్యులు సూచించిన ప్రణాళికబద్ధమైన ఆహారాన్ని పార్కులోని జంతువులకు అందజేయడం జరుగుతుందని, బీబీపీ డిప్యూటీ డైరెక్టర్ సురేష్ తెలిపారు. ' నిషేధం అమలయితే, అత్యధిక ధర కలిగిన గొర్రె మాంసమే ప్రత్యామ్నాయం. మా ఆదాయంలో గణనీయమైన భాగం అందుకోసం వ్యయం చేయాల్సి ఉంటుంది. అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితిపై జంతుప్రదర్శనశాలలు ఏమీ చేయాలనేది జాక్ నిర్ణయించకోవాలన్నారు. గతంలో బీబీపీ అధికారులు ప్రత్యేకించి పులులు, సింహాలకు, గొడ్డు మాంసంతోపాటు చికెన్‌ను అందించే ప్రయత్నం చేశారు. అయితే చికెన్ సరఫరా కారణంగా సాల్‌మోనెల్లా బ్యాక్టీరియా సోకి కొన్నేళ్ల క్రితం అనేక పెద్ద జంతువులు మరణించాయి. దీంతో ఆహారంగా చికెన్‌ను అందజేయడాన్ని నిషేదించారు. ఒక్కొక్క పులి(మగ)కి రోజు విడిచి 12 కిలోల బీఫ్‌ను అందజేయడాల్సి ఉంటుంది. అయితే ఆడ పులులకు మాత్రం8 నుంచి 10 కిలోల బీఫ్ ఆహారంగా ఇస్తామని డాక్టర్ మంజునాథ్ పేర్కొన్నారు.

# మార్క్ 3తో అగ్రరాజ్యాల సరసన భారత్



జీ ఎస్.ఎల్‌వీ – మార్క్ 3ని ప్రయోగించడం ద్వారా భారత్ భారీ ఉపగ్రహాలను ప్రయోగించే సామర్థ్యం కలిగిన ఆరో దేశంగా గుర్తింపు పొందింది. ఇప్పటిదాకా భారీ ఉపగ్రహాలను ప్రయోగించే సామర్థ్యం అమెరికా,రష్యా, చైనా, జపాన్,యూరోపియన్, అంతరిక్ష సంస్థలకు మాత్రమే ఉంది.3 వేల కిలోల బరువు దాటితే దాన్ని భారీ ఉపగ్రహంగా పరిగణిస్తారు. పాతతరం ఉపగ్రహాలతో పోలిస్తే జీశాట్–19 సామర్థ్యం చాలా ఎక్కువ. ఇది ఆరేడు పాత ఉపగ్రహాలకు సమానం. ఇతర దేశాలతో పోలిస్తే భారీ ఉపగ్రహ ప్రయోగానికి భారత్‌కు అయ్యే ఖర్చు చాలా తక్కువ. మిగతా వాళ్లకంటే 60 నుంచి 70 శాతం తక్కువ ఖర్చుతో ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టగలదు. సమాచార ఉపగ్రహ ప్రయోగ మార్కెలో సింహభాగం వాటా ప్రైవేటు సంస్థలు స్పేస్ ఎక్స్, అరియేన్‌దే,10 టన్నుల ఉపగ్రహాలను కూడా మోసుకెళ్లగల రాకెట్లు వీటి వద్ద ఉన్నాయి. 5 టన్నుల దాకా బరువుండే ఉపగ్రహాన్ని ప్రయోగించడానికి స్పేస్ ఎక్స్ సంస్థ తమ ఫాల్కన్–9 రాకెట్‌ను వాడుతుంది. దీనికి రూ.400 కోట్లు ఛార్జి చేస్తుంది. భారత్ ఇప్పటిదాకా 21 దేశాలకు చెందిన 79 ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అయితే అంతర్జాతీయ విపణిలో భారత్ వాటా 0.6 శాతం మాత్రమే. భవిష్యత్తులో మనుషులకు అంతరిక్షంలోకి పంపడానికి ఇస్రో సిద్ధమవుతోంది. ఇందుకోసం రూ.12.500 కోట్లు కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఒకవేళ ప్రభుత్వం అనుమతిస్తే ఈ మిషన్‌లో జీఎస్.ఎల్‌వీ... మార్క్3 రాకెట్ కీలకం కానుంది. అంతరిక్షంలోకి వ్యోమగామును పంపగల సామర్థ్యం ప్రస్తుతం అమెరికా రష్యా, చైనాలకే ఉంది.

# నీళ్లు ఎలా వెళ్లాయి ...

**గుంటూరు:** వర్షం లీకేజీతో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ తాత్కాలిక సచివాలయం భవనాలలోని లోపాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. జేఎన్‌టీయూ ప్రొఫెసర్ల బృందం విచారణలో పలు ఆసక్తికర విషయాలు వెలుగు చూస్తున్నాయి. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఛాంబర్‌లోకి నీళ్లు ఎలా వెళ్లాయో ప్రొఫెసర్ల బృందం కనిపెట్టలేకపోయింది. సీఆర్‌డీఏ కాంట్రాక్టర్లు చెబుతున్న వాదనకు, వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది. పైప్ లైను నుంచి వైఎస్ జగన్ కుర్చీ వరకు నీళ్లు వెళ్లే అవకాశం లేదని ప్రొఫెసర్లు చెబుతున్నారు. వైఎస్ జగన్ కుర్చీపైకి సీలింగ్ ఎలా ఊడిందని జేఎన్‌టియు ప్రొఫెసర్ల ప్రశ్నించగా .... కాంట్రాక్టర్లు నీళ్లు నమిలినట్టు తెలుస్తోంది. వాటర్ లీక్ అయిన ప్రాంతాన్ని, టెర్రస్‌పైన పైపులను బృందం సభ్యులు పరిశీలించారు. సివిల్ పనులను పరిశీలించి సీఐడి అధికారులకు నివేదిక ఇవ్వనున్నారు

మరోవైపు సీఐడీ అధికారులకు కూడా ఈ వాటర్ లీకేజీ వ్యవహారం అంతుపట్టడం లేదు. అసెంబ్లీ మొదటి ఫ్లోర్‌లో సీసీ కెమెరాలు లేకపోవడంతో పైప్ కట్ చేసినవారిని ఎలా గుర్తించాలనే సందేహం వారిలో తలెత్తుతోంది. అంతేకాకుండా విచారణ ప్రారంభించేసరికి మరమ్మతులు పూర్తి చేయడంతో విచారణ ఎలా అంటూ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. లీకేజీ తర్వాత చాలాచోట్ల మరమ్మతులు చేయడంతో సీఐడీ అధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వాటర్ లీకేజీ కంటే వీడియో లీకేజీపైనే సీఐడీ విచారణ కొనసాగుతోంది. కాగా మంగళవారం కురిసిన వర్షానికి సచివాలయంతో పాటు, అసెంబ్లీ భవనాలలో వర్షపు నీరు కారిన విషయం తెలిసిందే.

రాజధాని వార్తలు
వార పత్రికకు
గుంటూరు,విజయవాడ నుంచి విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెం: 94406 62699
Email : Info@rajadhanivartalu.com

Printed by Pattan Hussain Khan, published by Pattan Hussain Khan on behalf of Vastitude media pvt ltd.and printed at Jagathi Publications Ltd.
D.No: 5-625,Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. publised at Guntur. Editor: Pattan Hussain Khan,
Ph: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18